జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 5 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 279 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా కె.పి. వివేకానంద, సత్యవతి రాథోడ్

- శాసన సభలో విప్‌గా కె.పి. వివేకానంద గౌడ్
- మండలిలో విప్‌గా సత్యవతి రాథోడ్
- సభాపతికి నియామక పత్రాలు అందజేత

2

### అక్రమ వలసదారుల అంశంపై సుప్రీం సీరియస్

- అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం
- అక్రమ వలసదారులను ఎన్నాళ్లు పోషిస్తారని ప్రశ్న
- వారిని పంపేందుకు ముహూర్తం కోసం చూస్తున్నారా? అంటూ వ్యాఖ్యలు

2

## దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు అంతా రె'ఢీ'

**త్రిముఖ పోరులో గెలుపెవరిదో.. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ**

**సంక్షేమ పథకాలనే నమ్ముకున్న మూడు పార్టీలు**



ప్రజా జ్యోతి న్యూఢిల్లీ

దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. హస్తినలో ఓట్ల పండుగకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. పోలింగ్ ప్రక్రియ బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుంది. 1.56 కోట్ల మందికిపైగా దిల్లీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా పోటీ నెలకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరి భవితవ్యాన్ని తేల్చేందుకు మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 13,766 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓట్లు వేయనున్నారు. హోమ్ ఓటింగ్ సౌకర్యం ద్వారా అర్హత కలిగిన 7,553 మంది ఓటర్లలో 6,980 మంది ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో - మిగతా2లో

## అసత్య నినాదాలు కాదు



- అసలైన అభివృద్ధి చేసి చూపించాం
- వికసిత్ భారత్ లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తోంది
- రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది
- వరుసగా మూడోసారి అధికారం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- పార్లమెంట్‌లో ప్రసంగించిన మోదీ
- గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని వ్యాఖ్య

2




### ఓటర్ల సంఖ్యతో సర్వే సంఖ్యను పోల్చలేం

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కులగణనపై తప్పుడు ప్రచారం
- బీఆర్ఎస్ చేసిన సర్వే కంటే తాము చేసిన సర్వేలో బీసీ జనాభా పెరిగింది
- గులాబీ పార్టీ సర్వేతో పోలిస్తే తమ కులగణనలో ఓసీల సంఖ్య తగ్గింది
- ఓటర్ల లిస్టు ప్రకారం గ్రామాల్లో ఉన్నవారే హైదరాబాద్‌లోనూ ఉంటారని మంత్రి వెల్లడి
- మంత్రి ఉత్తమ్ కుమార్

ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణ కులగణన సర్వేలో బీసీ జనాభా తగ్గిందని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ సర్వేలో ముస్లిం బీసీలను కలిపిన తర్వాత బీసీ జనాభా 51 శాతం వచ్చిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ సర్వేలో బీసీ జనాభా 56 - మిగతా2లో

# ఈ సర్వే ప్రభుత్వ పథకాలకు దిక్సూచి

**అసెంబ్లీలో కులసర్వే నివేదిక ప్రవేశపెట్టిన సీఎం**

- సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులసర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం
- దాదాపు 50 రోజుల పాటు మొత్తం 1.12 కోట్ల కుటుంబాల సర్వే
- 56 శాతంపైగా ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించాలి
- కులసర్వేలో పాల్గొన్న అందరినీ రాజకీయాలకతీతంగా అభినందించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు
- ప్రజాప్రతినిధులే బహిష్కరించారు



ప్రజా జ్యోతి హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే, సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి నివేదికను సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెట్టారు. సమగ్ర ఇంటింటి కుల సర్వేను ఫిబ్రవరి 2024లో నిర్వహించినట్లు తెలిపారు. సర్వేకు ముందు కర్ణాటక, బిహార్ సహా వివిధ సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామన్న ఆయన, సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో దాదాపు 50 రోజులపాటు సర్వే జరిగిందని, గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని, 3.56 లక్షల కుటుంబాల్లో సర్వే జరగలేదని చెప్పారు. ఈ సర్వే - మిగతా2లో

### 3 గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ!

- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేసిన ప్రభుత్వం
- ఎస్సీ కులాలను గ్రూప్- 1, 2, 3గా వర్గీకరించాలని సిఫారసు
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

2



### చర్లపల్లిలో భారీ అగ్నిప్రమాదం

- కెమికల్ ఫ్యాక్టరీలో పేలుతున్న రసాయనాలు
- చర్లపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం
- శేషసాయి రసాయన పరిశ్రమలో అంటుకున్న మంటలు
- రసాయనాల ఘాటుతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి
- మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నం

2

## కేసీఆర్‌పై కేడర్‌లో తగ్గుతున్న విశ్వాసం?

- పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు
- మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు.
- ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు



ప్రజా జ్యోతి హైదరాబాద్

మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం - మిగతా3లో

### ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం

- ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు
- ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు
- వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని కోరిన ఎమ్మెల్యేలు



ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ ఆధారంగా శాసన కార్యదర్శి నరసింహా చార్యులు మంగళవారం నోటీసులు పంపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అసెంబ్లీ కార్యదర్శి - మిగతా3లో



### సచివాలయానికి బాంబు బెదిరింపు

- ఆ సమస్యపై స్పందించనందుకే!
- మూడురోజులుగా ఫోన్ చేసి బెదిరిస్తున్న సయ్యద్ మీర్ మహ్మద్ అలీ
- సమస్యపై అర్జీ పెట్టుకుంటే స్పందించలేదని బెదిరింపు ఫోన్‌కాల్

2

# దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు అంతా రె'ఢీ'

-మొదటిపేజీ తరువాయి

పాల్గొనే సీనియర్ సిటిజన్లు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారి కోసం ప్రత్యేకంగా 733 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌ను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. దీని ద్వారా ఓటర్లు లైవ్‌లో పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల రద్దీపై సమాచారాన్ని చెక్ చేసుకోవచ్చు.

**భారీ భద్రతా ఏర్పాట్లు**

ఎన్నికల నిర్వహణ కోసం భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 220 కంపెనీల పారామిలిటరీ దళాలను, 35,626 మంది దిల్లీ పోలీసు సిబ్బందిని, 19,000 మంది హోమ్ గార్డులను ఎన్నికల సంఘం మోహరించింది. దాదాపు 3,000 పోలింగ్ బూత్‌లను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఆయా ప్రదేశాలలో డ్రోన్‌తో నిఘాతో పాటు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నచోట అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నారు. అక్కడ క్విక్ రియాక్షన్ టీమ్‌లు అందుబాటులో ఉంటాయి.

**త్రిముఖ పోరు**

అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్- తన పాలనాపరమైన ఘనతలు, సంక్షేమ పథకాలపై ఆధారపడి మూడోసారి వరుసగా అధికారంలోకి రావాలని యత్నిస్తోంది. 25 ఏళ్ల తర్వాత తొలిసారిగా దిల్లీ గద్దపై జయకేతనం ఎగురవేయాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. 2013 వరకు వరుసగా 15 సంవత్సరాలు దిల్లీని ఏలిన కాంగ్రెస్, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ చతికిల పడింది. కనీసం ఒక్క సీటును కూడా గెలవలేకపోయింది. కనీసం ఈసారైనా అధికారంలోకి రావాలని హస్తం పార్టీ భావిస్తోంది.

**మహామహుల ప్రచారం**

ఎన్నికల ప్రచారంలో బీజేపీ తరఫున ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హోరెత్తించారు. ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇక కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముమ్మర ప్రచారం చేశారు. ఆప్, బీజేపీని లక్ష్యంగా చేసుకొని వారిద్దరూ విరుచుకుపడ్డారు. దిల్లీలో 'శీష్ మహల్'(కేజ్రీవాల్ అధికారిక నివాసం), యమునా నది నీటి నాణ్యత తగ్గిపోవడం, ఓటర్ల జాబితా ట్యాంపరింగ్, శాంతిభద్రతలు, మహిళా సంక్షేమం వంటి అంశాలను రాహుల్, ప్రియాంక లేవనెత్తారు.

**అందరివీ సంక్షేమ అజెండాలే**

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పూర్తిగా సంక్షేమ అజెండానే నమ్ముకుంది. విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణాలు, ఆటో, టాక్సీ డ్రైవర్లకు బీమా, ఆలయ పూజారులు, గురుద్వారా గ్రంధీలకు రూ. 18,000 ఆర్థిక సహాయం అందిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. బీజేపీ సైతం ఇలాంటి పలు హామీలు ఇచ్చింది. గర్భిణులకు రూ.21,000 ఆర్థిక సహాయం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వాగ్దానం చేసింది. నెలకు రూ.8,500 నిరుద్యోగ భృతిని అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దిల్లీ ప్రజలు ఏ పార్టీని ఆశీర్వదించారు అనేది ఫిబ్రవరి 8న తెలిసిపోతుంది.

# "ఈ సర్వే ప్రభుత్వ పథకాలకు దిక్సూచి

-మొదటిపేజీ తరువాయి

డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని తెలిపారు. "ఈ సర్వే భవిష్యత్‌లో మైలురాయిగా నిలుస్తుంది. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, ఉపాధి పథకాలకు ఇది దిక్సూచిగా నిలుస్తుంది. 56 శాతంపైగా ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించాలి. కులసర్వేలో పాల్గొన్న అందరినీ రాజకీయాలకతీతంగా అభినందించాలి."

**నిర్ణయం తీసుకున్న ఏడాది లోపే సర్వే చేయించాం**

జనగణన కంటే పకడ్బందీగా కులగణన సర్వే చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించారని, ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్ల కంటే ఎక్కువ ఇళ్లు సర్వే చేయలేదని తెలిపారు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశామని పేర్కొన్నారు. 76 వేల మంది డేటాఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు డేటా క్రోడీకరించారని వివరించారు. రూ.125 కోట్లు ఖర్చు చేసి సమగ్రమైన వివరాలు సేకరించామన్నా ఆయన నిర్ణయం తీసుకున్న ఏడాదిలోపే పకడ్బందీగా సర్వే చేయించామని తెలిపారు.

**ప్రజాప్రతినిధులే బహిష్కరించారు**

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహా చాలామంది బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతల్లో డీకే అరుణ కూడా సర్వేలో పాల్గొనలేదని తెలిపారు. భూముల వివరాలు అడగటం చూసి చాలామంది నేతలు సర్వేను బహిష్కరించారని పేర్కొన్నారు. భూముల వివరాలు అడిగితే బీఆర్ఎస్ నేతలు ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. 2021 జనాభా లెక్కలను కేంద్రప్రభుత్వం ఇంకా ఎందుకు చేపట్టలేదన్న ఆయన దేశంలో 1871 నుంచి క్రమం తప్పకుండా జనాభా లెక్కలు జరుగుతున్నాయని అన్నారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు గత ప్రభుత్వం సమగ్రసర్వే చేయించి నివేదికను ఎందుకు బయటపెట్టలేదని రేవంత్ రెడ్డి అడిగారు. సమగ్రసర్వే నివేదికను గత ప్రభుత్వం మంత్రివర్గంలో, అసెంబ్లీలో ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లని, ఇప్పుడు కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన సమాచార సేకరణకు ప్రజాప్రతినిధులే సహకరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై మాట్లాడిన ఆయన చట్ట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కోర్టు ఒప్పుకోదని, కానీ తాము రాజకీయాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు.

"కులసర్వే సారాంశాన్నే సభలో ప్రవేశపెట్టాము. కులసర్వే మొత్తం నాలుగు భాగాలుగా ఉంది. మొదటి 3 భాగాలు సభలో ప్రవేశపెడతాం. నాలుగో విభాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉంది. వ్యక్తిగత గోప్యత చట్టం కారణంగా నాలుగో భాగం ప్రవేశపెట్టలేం. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాల్లో ఉన్న బీసీల శాతం 56.33. గత ప్రభుత్వం సమగ్రసర్వేను మంత్రివర్గం ముందు ఎందుకు పెట్టలేదు. గత ప్రభుత్వం సమగ్రసర్వేను అసెంబ్లీలో ఎందుకు పెట్టలేదు?. బీసీలకు మేలు చేసే అంశంపై ప్రతిపక్ష నేత చర్చకు ఎందుకు రాలేదు?. ప్రతిపక్షం లేకుంటే ప్రభుత్వం చేసే కృషి కూడా ప్రశ్నార్థకం కావొచ్చు." – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## చర్లపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ శివారు చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఫేస్ 1లోని శేషసాయి రసాయన పరిశ్రమలో కెమికల్ డ్రమ్ములు పేలి మంటలు అంటుకున్నాయి. మంటల తీవ్రత భారీగా ఉంది. వరుసగా రసాయనాలు నిల్వ చేసిన డ్రమ్ములు పేలుతుండటంతో ఆ ప్రాంతం అంతా పొగతో నిండిపోయింది. మంటల తీవ్రత అధికమై చుట్టుపక్కల ఉన్న మహాలక్ష్మీ రబ్బరు కంపెనీతో సహా మరో 2 పరిశ్రమలకు వ్యాపించాయి. మంటల తీవ్రతతో మరిన్ని పరిశ్రమలకు కూడా మంటలు అంటుకునే ప్రమాదం ఉంది. ఆకాశంలో నల్లని పొగకు తోడు, రసాయనాల ఘాటుతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది 6 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండరు ప్రకటన

PUB/0109

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు దిగువ పనుల కొరకు **24.02.2025న 15.00 గం.ల** వరకు **ఇ-టెండరింగ్** ద్వారా బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1. **టెండరు నం.** N-SG-36-2024-25-TRR-42. తేది 31.01.2025 **పని పేరు:** దిగువ వాటితో సంబంధం కలిగిన S&T పనులు. మన్మాడ్-ముద్ఖేడ్ (UP & SL) - CTR (P) -15.317. Tkm (130 kmph) & అకోలా-పూర్ణా (ఎస్ఎల్)- TRR (P) -9.00 Tkm మరియు ముద్ఖేడ్ పింపల్‌కుట్టి (SL)-TRR (P) 0.500 Tkm (130 kmph). **సుమారు విలువ:** రూ. 78,28,336/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్:** (రూ) 1,56,600/- **పూర్తిచేయాల్సిన కాలం:** 12 నెలలు **టెండరు ఫారం ధర:** నిల్.

పై టెండరు **24.02.2025న 15.00 గం.** వరకు మూసివేయబడుతుంది.

**సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్**
A0141

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

# 3 గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ!

ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కమిషన్ సిఫారసు సారాంశాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. ఎస్సీలను 3 గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీలలో మొత్తం 59 ఉప కులాలను కమిషన్ గుర్తించింది. దాని ప్రకారం 3 గ్రూపులుగా వర్గీకరణ చేయాలని సూచించింది. గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ సిఫారసు చేయగా ఆ ఉపకులాల జనాభా శాతం 3.288. గ్రూప్-2 లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్ సిఫారసు చేయగా జనాభా శాతం 62.748. గ్రూప్-3 లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్ సిఫారసు చేయగా, ఆ ఉపకులాల జనాభా- 33.963 శాతం.

ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా వర్గీకరించగా ఆ వివరాలు ఇలా ఉన్నాయి

| గ్రూప్ | ఉపకులాలు | రిజర్వేషన్ శాతం | జనాభా శాతం |
|---|---|---|---|
| గ్రూప్-1 | 15 | 1 | 3.288 |
| గ్రూప్-2 | 18 | 9 | 62.748 |
| గ్రూప్-3 | 26 | 5 | 33.963 |

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేసినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఈ మేరకు ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు.

ఏకసభ్య కమిషన్ సిఫారసు : ఎస్సీ వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్రమైన రిపోర్టును రూపొందించింది. నేరుగా ప్రజలను కలిసి వారి నుంచి వినతులను సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా సూచనలను అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు జనాభా దమాషా ప్రకారం ఇవ్వాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా విభజించాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రీమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది.

"ఎస్సీ వర్గీకరణ, కులగణన నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన సందర్భాలు. ఫిబ్రవరి 4, 2025 నా రాజకీయ జీవితంలో ప్రత్యేకమైన అంశంగా గుర్తుండిపోతుంది. ఏ ముఖ్యమంత్రికి రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగానే చూశాయి తప్పా ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, సమాజంలో తరతరాలుగా వివక్షతకు, నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. ఎస్సీ వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరుతున్నా" -సీఎం రేవంత్‌రెడ్డి

ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు : 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతున్నట్లు తెలిపారు. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదని అసెంబ్లీలో స్పష్టం చేశారు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉందని, ఎంత చదువుకున్నా, ఎంత ఎదిగినా, ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. గాంధీజీ, అంబేద్కర్ లాంటి మహనీయులకు కూడా వివక్షను ఎదుర్కోనక తప్పలేదన్నారు. ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం రాజకీయ కారణాల వల్ల తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా ఎస్సీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని, ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని మంత్రి గుర్తుచేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం

-మొదటిపేజీ తరువాయి

ఈ నోటీసులు ఇచ్చారు. అయితే వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు కోరారు. 2024 మేలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయనకు తగిన ఆదేశాలివ్వాలని కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవలే బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు.. తగిన సమయం అంటే ఎంత అంటూ ప్రశ్నించింది.

## కేసీఆర్‌పై కేడర్‌లో తగ్గుతున్న విశ్వాసం ?

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు. పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారు

## అక్రమ వలసదారుల అంశంపై సుప్రీం సీరియస్

అక్రమ వలసదారుల అంశంలో అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 63 మంది విదేశీయులను నిరవధికంగా నిర్బంధ కేంద్రాల్లో ఉంచడం పట్ల అసంతృప్తి వెలిబుచ్చింది. అక్రమ వలసదారులను రెండు వారాల్లోగా వారి స్వదేశాలకు పంపాలని అసోం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలా రోజుల తరబడి అక్రమ వలసదారులను పోషించలేం కదా అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ వలసదారులను ఎప్పుడు పంపిస్తారు? అందుకేమైనా మంచి ముహూర్తం కోసం చూస్తున్నారా? అని ప్రశ్నించింది. ఇప్పటివరకు ఎంతమందిని స్వదేశాలకు పంపించారో నివేదిక ఇవ్వాలని కోరింది. కాగా, అక్రమ వలసదారుల చిరునామాలు తెలియవని అసోం ప్రభుత్వం అఫిడవిట్ లో పేర్కొనడంపై సుప్రీంకోర్టు స్పందించింది. వారిని వారి సొంత దేశాల రాజధాని నగరాలకు పంపించేయాలని స్పష్టం చేసింది.

## అసత్య నినాదాలు కాదు

పదేళ్ల తమ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ కేవలం నినాదంతో అధికారం అనుభవించాయంటూ పరోక్షంగా కాంగ్రెస్‌ను ఉద్దేశించి విమర్శించారు. పేద, మధ్య తరగతి వర్గాల కలలను పూర్తి చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం ఈ వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది. వరుసగా మూడోసారి అధికారం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు. వికసిత్ భారత్ లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తోంది. కీలక నిర్ణయాల ద్వారా ఆదా అయిన డబ్బుతో ఇతరుల (పరోక్షంగా కేజ్రీవాల్‌ను ఉద్దేశించి ) మాదిరిగా అద్దాలమేడ నిర్మించుకోలేదు. అవినీతి నిర్మూలన చర్యలతో ఆదా అయిన డబ్బు దేశాభివృద్ధికి వినియోగించాం. ఐదు దశాబ్దాల వరకు గరీబీ హఠావో నినాదం వింటూ వచ్చాం. ఇప్పుడు 25కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. క్రమబద్ధంగా, అంకితభావంతో, చిత్తశుద్ధితో పేదల కోసం జీవితాన్ని అంకితం చేస్తే ఇది సాధ్యమవుతుంది. పేదలకు అసత్య నినాదాలు కాదు. మేం అసలైన అభివృద్ధి చూపించాం."

**'ఆ నిర్ణయంతో లక్ష కోట్లు ఆదా'**

ఇథనాల్ కలపటం వల్ల పెట్రోల్, డీజిల్ భారం తగ్గిందని ప్రధాని మోదీ తెలిపారు. 'మనం ఇంధనంలో స్వయం సమృద్ధి కాదని తెలుసు. దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇథనాల్ కలపాలని మేం ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నాం. అలా చేయడం వల్లే పెట్రోల్, డీజిల్ ఖర్చులు తగ్గాయి. ఆ ఒక్క నిర్ణయంతో లక్ష కోట్లు ఆదా అయింది. ఆ డబ్బు రైతులకు వెళ్లింది. నేను పొదుపు గురించి మాట్లాడుతున్నా. గతంలో ఇన్నికోట్ల కుంభకోణం అంటూ పేపర్లలో హెడ్‌లైన్లు కనిపించేవి. పదేళ్లు అయింది. కుంభకోణాలు చేయకుండా, జరగకుండా చూడటం వల్ల లక్షల కోట్లు మిగిలాయి. కానీ ఆ డబ్బుతో మేం అద్దాల మేడ నిర్మించుకోలేదు. వాటిని దేశాభివృద్ధికి వినియోగించాం' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా కె.పి. వివేకానంద, సత్యవతి రాథోడ్

తెలంగాణ శాసనసభ, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌లను ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నియమించారు. శాసనసభలో బీఆర్ఎస్ విప్‌గా కె.పి. వివేకానంద గౌడ్, మండలిలో విప్‌గా సత్యవతి రాథోడ్‌ను నియమించారు. కేసీఆర్ నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.టి. రామారావు, పార్టీ ఇతర నేతలు సభాపతికి తెలియజేశారు. ఈ మేరకు నియామక పత్రాలను సభాపతికి అందజేశారు. కె.పి. వివేకానంద గౌడ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో తెలుగుదేశం పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018, 2023లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు.

## ఓటర్ల సంఖ్యతో సర్వే సంఖ్యను పోల్చలేం

-మొదటిపేజీ తరువాయి


శాతంగా ఉందని మంత్రి వెల్లడించారు. బీఆర్ఎస్ చేసిన సర్వే కంటే తాము చేసిన సర్వేలో బీసీ జనాభా పెరిగిందని ఉత్తమ్ చెప్పుకొచ్చారు. గులాబీ పార్టీ సర్వేతో పోలిస్తే తమ కులగణనలో ఓసీల సంఖ్య తగ్గిందని తెలిపారు. ఓటర్ల సంఖ్యతో సర్వే సంఖ్యను పోల్చలేమని, ఓటర్ల లిస్టు ప్రకారం గ్రామాల్లో ఉన్నవారే హైదరాబాద్‌లోనూ ఉంటారని మంత్రి వెల్లడించారు. మంగళవారం జరిగింది సామాజిక న్యాయ అసెంబ్లీ సమావేశాలని ఉత్తమ్ అన్నారు. కేసీఆర్ హయాంలో సమగ్ర కులగణన రిపోర్ట్ వచ్చినట్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే తెలియలేదని, ఇక ప్రజలకు ఎలా తెలుస్తుందని ఉత్తమ్ అన్నారు. బీజేపీ ఏ రాష్ట్రంలోనూ ఇప్పటివరకూ కులగణన చేయలేదని, అలాంటి వారు ఇక్కడ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్ఫూర్తితో నేడు కులగణన జరిగిందని మంత్రి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే ఒక జిరాక్స్ లాగా ఉపయోగపడుతుందని చెప్పారు. అన్ని రకాల సంక్షేమ పథకాల అమలుకు తాము చేసిన సర్వే రిపోర్ట్ వినియోగించుకోవచ్చని చెప్పుకొచ్చారు. కులగణన క్రెడిట్ అంతా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకే ఇవ్వాలని మంత్రి అన్నారు. సర్వే రిపోర్టును అందరికీ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కాగా, బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కులగణనపై అసెంబ్లీ కమిటీ హాలులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్, పలువురు బీసీ, ఎస్సీ సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ గణాంకాలను పవర్ పాయింట్ ద్వారా క్యాబినెట్ సబ్ కమిటీ వివరించనుంది.

## సచివాలయానికి బాంబు బెదిరింపు



రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు ఓ ఫోన్ కాల్ కలకలం రేపింది. సెక్రటేరియెట్?ను బాంబు పెట్టి పేల్చేస్తామని ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. 3 రోజులుగా ఫోన్ కాల్ రావడంతో సచివాలయాన్ని తనిఖీ చేశారు. అది ఫేక్ కాల్ అని తేలడంతో ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీశారు. వివరాల్లోకి వెళ్తే : హైదరాబాద్ లంగర్ హౌజ్?కు ప్రాంతానికి చెందిన సయ్యద్ మీర్ మహ్మద్ అలీ గత మూడు రోజుల నుంచి సచివాయలాన్ని బాంబు పెట్టి పేల్చేస్తామని ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తనకు సంబంధించి ఓ సమస్యపై ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నానని, అధికారులు స్పందించక పోవడంతో బెదిరింపులకు పాల్పడినట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలవడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. సయ్యద్? మీర్? మహ్మద్?పై కేసు నమోదు చేసిన పోలీసులు ఈ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## ప్రధానమంత్రిని కలిసిన నిర్మల్ ఎమ్మెల్యే..



**నిర్మల్ అర్బన్ జనవరి 4 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి సభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై కాసేపు చర్చించుకున్నారు. నరేంద్ర మోదీని కలిసిన వారిలో ఎమ్మెల్యే భార్య కవిత రెడ్డి, అల్లుడు, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## పంటల సంరక్షణ పై శాస్త్రవేత్తల అవగాహన



**జన్నారం ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ):** జన్నారం మండలంలోని పలు గ్రామాల రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటల సంరక్షణపై అవగాహన కల్పించారు. మంగళవారం జన్నారం పట్టణంలోని రైతు వేదికలో పలు గ్రామాల రైతులకు వారు పందుల నుండి పంటల సంరక్షణ పై అవగాహన కల్పించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సంగీత, ఏఈఓ త్రిసంధ్య, తదితరులు ఉన్నారు.

## రథసప్తమి సందర్భంగా సాయి భోజన్






### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి):** రథసప్తమి మరియు అంతర్జాతీయ మానవ సౌభ్రాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

మనుషులంతా ఒక్కటే...ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కులాలు, మతాలు, వర్గాలు, వర్ణాలు, లింగ బేధాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒక్కటేనని... అందుకు అంతర్జాతీయ మానవ సౌభ్రతృత్వ దినోత్సవం నిదర్శనమని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. తమ ట్రస్టు ఎజెండా కూడా మనుషులంతా సమానమే అని ఈ సందర్భంగా వెల్లడించారు. మనుషులందరికీ కూడు, గుడ్డ, నీడ లాంటి కనీస అవసరాలు తీరాలని ఆకాంక్షించారు.

అన్నదానం చేద్దాం.. చేయూతనిద్దాం...ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ . డి.మధుకర్ సేవకులు ఈగురపు భాస్కర్, పోతరాజుల తిరుపతి, కాడపాక మహేందర్, పేరం రమేష్, ఆరెల్లి కుమార్, ఎస్ డి జిలాని, దాగం తిరుపతి మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆమె జీవితం కష్టాలు...కన్నీళ్లు

-ఆమె జీవిత మంతా కన్నీళ్ల వెతలే... కష్టాల కథలే....
-ఆకలి ఆరాటం బతుకు కోసం పోరాటం
-గాలి దుమారానికే ఎగిరిపోయే పూరి గుడిసె
-కట్టుకున్నవాడు తిరుగుబోతు, తాగుబోతు గా మారి
-తన ఇద్దరు ఆడ కూతుళ్లను, వృద్ధురాలు తల్లిని సాకుతూ
-ఒక కూతురు మానసిక విక లాంగురాలు మంచానికే పరి మితం
-తన మేనల్లుడిని పెంచి పెద్ద చేసి చేర దీసినా
-మేనల్లుడు మెతుకు పెట్టని వై నం
-చిన్నపాటి కిరాణా కొట్టే ఆమె జీవన ఆధారం
-అయ్యా కలెక్టర్ సారు.... ఓ ప్రభుత్వమా..... ఆదుకోండి
-దీనంగా దిన దిన భారంగా బ తికీడుస్తున్న ఓ తల్లి ఆవేదన









**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి) :** ఆమె జీవితం అంతా కన్నీళ్ళ వెతలే... కష్టాల కథలే..... ఆకలి కోసం ఆరటం, బతుకు కోసం పో రాటం చేస్తూనే ఉం ది.గాలి దుమారానికి ఎగిరిపో యేపూరి గుడిసెలో కాలం వె ళ్ళదిస్తూ, కట్టుకున్న వాడు తి రుగుబోతు, తాగు బోతుగా మారినా తన ఇద్దరు కూతుళ్ల ను, తల్లి నీ సాకుతూ వస్తుంది. ఒక కూతురు మానసిక విక లాంగురాలు, తల్లి వృద్ధాప్యం తో మంచానికే పరి మితమైనా తన మేనల్లుడిని పెంచి పెద్ద చే సినా కనీసం చేరదీయడం లే దు. మేనల్లుడు మెతుకు పెట్ట ని వైనం. ఈ ఓ తల్లి దీన గాత పై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.

వారిది రెక్కాడితే కానీ డొక్కా డని పరిస్థితి. మారు మూల గ్రామీణ ప్రాంతంలో తన కున్న వర్షాధారం మీదనే ఆధారపడి పంటలు సాగుచేస్తున్న ఆరు ఎ కరాలులో సంవత్సరం కాలం కు సరిపోయే విధంగా పంటలు సాగుచేస్తూ కుటుంబ పోషణ ను నెట్టుకొచ్చారు. వారే కొర్రె భ గీరథ బాయి, కొర్రె చంద్రన్న. వా రిది రైతు కుటుంబం.వ్యవసా యం చేసుకుంటూ కాలం వెల్ల దీశారు. వారిది ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం సాంగ్వి ( కె) గ్రామం. వారికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు అనారోగ్యం తో గతంలోనే మృతి చెందా రు. ఒక్క కుమార్తె ఒక కుమా రుడు ఉన్నారు. వారిని అంతో ఇంతో చదివించారు. పదవ త రగతి వరకు చదివించారు. కుమారుడు కొర్రి లింగన్న ఆర్టీసీ ఉద్యోగం సంపాదించగా కుమార్తె ఆసావార్ రాధ వివాహం అయిన తర్వాత భర్త ఆసావార్ గంగన్నతో కలిసి గ్రామంలోనే కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ వచ్చారు. అంతలోనే రాద 10 వ తరగతి వరకు చదువు కోవడం తో ఆ మెకు గ్రా మంలోనే ఆశా వర్కర్ గా అవకాశం లభించింది. ఈ ఆశా వర్కర్ గా పని చేస్తూ,భర్త గంగన్న కూలీ పని చే స్తూ నాలుగు డబ్బులు జమ చేసుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో ఒక ప్లాటు (ఇళ్లుస్తలం) కొనుగోలు చేసుకుని ఒక రేకుల షెడ్డు వేసుకుని నివాసం ఉంటున్నా రు. ఆమె సోదరుడు లింగన్న కూడా ఆర్టీసీలో ఉద్యోగం సం పాదించి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో ఓ ఇంటి స్థలం ను కొనుగోలు చేసుకొని ఇళ్లు నిర్మించుకొని బా ర్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆసావార్ రాద గంగన్న లకు ఇద్దరు కూతుళ్లు, అయితే వీరి తండ్రి చంద్రన్న గత 20 సంవత్సరాల క్రితం మృతి చెందారు. అప్పటి నుం చి తల్లి భగీరథ బాయి కూ తురు ఆసావార్ రాధ వద్ద ఉంటూ బతుకు బండి కొన సా గిస్తోంది, ప్రస్తుతం భగీరథ బా యి 90 ఏళ్ల వయస్సుతో వృ ద్ధాప్యాన్ని మోసుకొస్తుంది. భర్త లింగన్న గత 20 సంవత్సరాల క్రితం మృతి చెందారు. అప్పటి నుంచి భగీరథ బాయి కూతు రు రాద వద్ద నివాసం ఉంటుం ది. అప్పటి నుంచి తల్లి పోషణ ను కూతురు రాదనే చూసు కుంటూ బాసటగా, అండగా ఉంటుంది. ఆ కూతురు రాద కు ఇద్దరు కుమార్తె లు. ఒక కుమార్తె శ్రీజ పుట్టుక తోనే మాన సిక వికలాంగు రాలు, మరో కుమార్తె హైదరాబాద్ లో ఓ ప్రైవే టు కంపెనీలో పని చేసుకుంటూ చదువుకుటుంది. అయితే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో ఆసావార్ రాద భర్త గంగన్న ప్రతీ రోజు పీకల దాకా తాగి కూలీ, నాలీ చేసు కుంటూ తాగు బోతు, తిరుగుతూ ఉంటాడు. కుటుంబ స భ్యుల గురించి ఏ మాత్రం పట్టించుకోడు. రాద తన కుటుం బ పోషణను నెట్టుకొని రావడానికి ఇంటి వద్ద పూరి గుడి సెలో ఓ చిన్న కిరాణా కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తోంది.ఈ కొట్టు పైనే తల్లీ,ఇద్దరు కుమార్తెలను సాకు తోంది. ఒక కూతు రు మానసిక వికలాంగు రాలు కావడం వల్ల ఆమె మంచానికే పరిమితం అయింది. ఆ కూతురుకు దాదాపు 23 సం వత్సరా ల వయస్సు ఉంటుంది. ఇప్పటికీ చంటి పిల్లలా చూ సుకుం టుంది. అటు తల్లీ భగీరథ బాయి కూడా వృద్ధురాలు. దాదా పు 90 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఆమెకు ఏ మాత్రం నడువరాదు. ఆమె కూడా మంచానికే పరిమితం. ప్రతి రోజు తల్లీ, కూతుళ్ల ఆలనా, పాలన ఆమెనే రాద చూసుకుంటుం ది. గత రెండు సంవత్స రాల క్రితం సోదరుడు లింగన్న ఆర్టీ సీలో ఉద్యోగం చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోదరుడు లింగన్నకు ఒక కుమారుడు కుమార్తె ఉంది. కు మార్తెకు గత పది సంవత్స రా ల క్రితమే వివాహం జరిగింది. కుమారుడికి ఇంకా వివాహం కాలేదు. చంద్రన్న, భగీరథ బా యి దంపతులు సంపాదించిన ఆరు ఎకరాల వ్యవసాయ భూ మి జైనథ్ మండలంలో కుమారుడు లింగన్న పేరు పైన మార్చుకున్నారు. లింగన్న ఇటీవల గత రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుమారుడు విజ య్ కి రైతు బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయ లతో పా టు ఇతర భీమా డబ్బులు దాదాపు కోటి రూపాయలకు పైగా వచ్చాయి. లింగన్న పేరు పైన మార్చుకున్న ఆరు ఎకరాల వ్యవసాయ భూమి కొడుకు విజయ్ కుమార్ పై మార్చుకు న్నాడు. తల్లి తండ్రి సంపాదిం చిన ఆస్తులలో కుమారుడితో పాటు కుమార్తెకు కూడా భాగ స్వామి ఉంటుందని భావించి ఒక కూతురు రాధా తనకు వ్యవసాయ భూమిలో వాటా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ గత కొన్ని సంవత్సరాలుగా తిరుగుతూనే ఉంది. సోదరుడి కుమారుడు, మేనల్లుడు కి ఇంకా పెళ్లి కాలే దు. కొర్రి లింగన్న 2003 లో చ నిపోయాడు. అదిలాబాద్ లో ని శాంతి నగర్ లో నివాసం ఉంది. తండ్రి కొర్రి లింగన్న కు చెందిన భీమా సంస్థ డబ్బులు రూ కోటికి పైగా వచ్చాయి. కా రుణ్య నియామకం కోసం ఎ దురు చూస్తున్నాడు. లింగన్న సోదరి ఆసావార్ రాధ ఆదిలా బాద్ లోని గాంధీనగర్ లో ని వాసం ఉంటుంది. బర్త ఆసా వార్ గంగన్న ఇంటి విషయాలు ఏమీ పట్టించు కోడు, ప్రతీ రో జూ మద్యం మత్తులో తూలు తూ తేలియాడుతూ ఉంటా డు. రాధకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మేనల్లుడు విజయ్ కుమార్ కు తన సోదరుడు లింగన్న కు చెందిన కోటి రూపా యలకు పైన ఆస్తి ఉన్నప్పటికీ మేనల్లుడు మెతుకు పెట్టడం లే దు. భర్త గంగన్న తాగుబోతు. భార్యా పిల్లలను ఏమాత్రం ప ట్టిం చుకోడు. తల్లి కూతుర్ల ఆలనా పాలన చూసుకోవడం కోసం ఆమె తనకున్న చిన్న ఆశా వర్కర్ ఉద్యోగాన్ని కూడా వదిలేసింది. ఒకవైపు తల్లిని మరోవైపు మానసిక వికలాం గురాలైన కూతురును ప్రతి రో జు చంటి పాపల చూసుకుం టూ,పోషించు కుంటూ కాలం వెళ్లదీస్తు న్న తనకు న్యాయం చేయుమని కలెక్టరేట్ కార్యాల యం చుట్టూ గత మూడు సం వత్సరాలుగా ఆసావార్ రాద తిరుగుతూ ఉంది. కనీసం ఇ ళ్లుకూడా లేదు.పూరి గుడిసె లాంటి రేకుల షెడ్డు లో ఓ చిన్న కిరాణా కొట్టు నడుపుకుంటూ ఇద్దరినీ సాకుతూ కాలం వెళ్లదీ స్తోంది. కనీసం తన తల్లి,తండ్రి సంపాదించిన ఆరు ఎకరాల భూమి నుంచి తనకు అంతో కొంత భూమి ఇవ్వాలని వేడు కుంటూ కలెక్టరేట్ కార్యాల యం చుట్టూ తిరుగుతూ వి న తిపత్రాలు సమర్పి స్తూనే ఉం ది. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిలో కూతురుకు కూడా వాటా ఉన్నప్పటికీ ఆ వాటాను ఇవ్వడానికి ఎంత ప్రాధేయ పడినా అధికారులు ఎవరూ కనికరించడం లేదని ఆమె ఆవే దన వ్యక్తం చేస్తుంది. నిత్యం కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నా ఉన్నతాధికారులు గాని, కలెక్టర్ గాని ఏమాత్రం కనికరం చూపలేక పోతున్నా రు. కనీసం వినతులపై స్పం దించ లేకపోతున్నారు. అధి కారులు ఎవరూ కూడా ఆమె కు కనికరించ లేకపోతున్నారు. దిన, దినం భారంగా బతుకీడు స్తూ తన ఆ వేదనను వచ్చిన వారితో, కలిసిన వారితో వెల్ల బుచ్చుతునే ఉంది. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పం దించి దినదిన గండంగా బతుకీ డుస్తున్న తనను ఆదుకోవాల ని ఆమె వేడుకుంటుంది.

## మోవా లడ్డు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా పాలన అధికారి రాజర్షి షా







**నార్నూర్ ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ) :** మండలంలోని ఖైర్ దాట్వ గ్రామంలో గిరిజన మెవా లడ్డు కేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా పాలన అధికారి రాజర్షి షా హాజరయ్యారు.మెవా లడ్డు కేంద్రాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా పాలనాధికారికి ఆదివాసులు వారిని సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ గ్రామీణ గిరిజనుల అభివృద్ధి కోసం మంచి అవకాశాలను కల్పిస్తుందని అందులో భాగంగా ఖైర్ దట్వా గ్రామంలో మహిళలకు ప్రోత్సహించే విధంగా గిరిజన మెవా లడ్డు కేంద్రాన్ని సెర్ప్ ధ్వర్యంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆయన కోరారు. గిరిజన మెవా లడ్డుకు ఇప్పటికే మంచి ఆదరణ లభిస్తుందని, గిరిజనులు ప్రత్యేకంగా తయారు చేస్తున్న మెవా లడ్డు ద్వారా మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని,మెవా లడ్డు తినడంతో ఆరోగ్యం ఉంటారు రక్తహీనత తగ్గుతుందన్నారు. గిరిజన పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని దశలవారీగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్ ఏపిడి స్వామి తాసిల్దార్ రాజలింగం ఎంపీడీవో జవహర్లాల్ ఏపిఎం రమేష్ సిసి సంతోష్ గ్రామ పటేల్ నారా అంజి తుకారం మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## మండలానికి చేరిన ఎన్నికల సామాగ్రి



**జన్నారం ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి ) :** జన్నారం : స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జన్నారం మండలం పొనకల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయానికి స్థానిక సంస్థల నిర్వహణకు అవసరమైన ఎన్నికల సామాగ్రి మంగళవారం ఉదయం చేరింది. ఇందులో ఎన్నికల బుక్లెట్స్, కవర్లు, తదితర ఎన్నికల సామాగ్రి ఉన్నాయి. రిజర్వేషన్ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో ఎన్నికల వాతావరనం ఏర్పడగా, అధికారుల ఏర్పాట్లతో ఎన్నికల వేడి రాజుకుంది.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్గా నౌనూరి సుధీర్ గౌడ్







**బెల్లంపల్లి, ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన నౌనూరి సుధీర్ గౌడ్ కి భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో నౌనూరి సుధీర్ గౌడ్ కి శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,అనంతరం నౌనూరి సుధీర్ గౌడ్ మాట్లాడుతూ నాకు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్ కుమార్, తాండూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుట్ల దుర్గచరణ్, కోమండ్ల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విఘ్నేష్, కార్యదర్శి అరికెల శంకర్, రాచర్ల సురేష్, గుజ్జేటి శేఖర్, ఏముర్ల ప్రవీణ్, జాడి ప్రశాంత్, బొమ్మెల్లి శ్రావణ్, దుర్గి బీరేష్, రామగిరి గణేష్ లు పాల్గొన్నారు.

# హత్య చేసిన నిందితులను అరెస్టు చేసిన నారాయణపేట జిల్లా పోలీసులు



## 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయడం జరిగింది:డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా పరిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి04** నారాయణపేట పట్టణంలో నిన్న (తేది:03.02.2025) నాడు బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద జరిగిన హత్యకు సంబంధించిన 05గురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది.క్రైమ్ నెం. 32/2025 యూఎస్ 103 ఆర్డబ్ల్యూ బి ఎంన్ ఎస్ బి ఎన్ ఎస్ ఆఫ్ నారాయణపేట టౌన్ పిఎస్ నేరము జరిగిన తేది:03-02-2025 :నారాయణపేట పట్టణం లో బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో,పిర్యాది వివరములు :శ్రీ.శివరాజ్ తండ్రి గజరాజ్, వయస్సు:38 సంవత్సరాలు, కులం:గుర్జర్, వృత్తి: టైల్స్ వర్క్,అర్ ఓ శీతల్‌పూర్ గ్రామం బయానా తాలూకా, భరత్‌పురా జిల్లా.రాజస్థాన్ రాష్ట్రం.ఇప్పుడు ప్లాట్ నెం 73, సాగర్ కాలనీ,యెనుగొండ,మహబూబ్‌నగర్ టౌన్ %డ% జిల్లా.మృతుని వివరములు:విక్రమ్ సింగ్ తండ్రి మహేందర్ సింగ్, వయస్సు:32 సంవత్సరాలు, కులం:గుర్జార్,వృత్తి: కూలీ (టైల్స్ వర్క్),ఆర్ ఓ మాలిపురా గ్రామం బయానా తాలూకా, భరత్‌పురా జిల్లా.రాజస్థాన్ రాష్ట్రం.

నేరస్తుల వివరములు : 1)మాదం బాల్‌రాజ్ స/ఓ కృష్ణయ్య, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: తొగుట, వృత్తి: పెయింటర్,

2)చింతా గోపి తండ్రి చింత జానప్ప, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: తొగుట, వృత్తి: వ్యాపారం,

3). దాసరి రాజు తండ్రి దాసరి రాములు, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: కూలీ,

4). నరేష్ కుమార్ గుర్మిట్కల్ నరేష్ తండ్రి శివయ్య, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, వృత్తి: కూలీ,

5.) మహమ్మద్ రఫీక్ యండి.రఫీ తండ్రి మొహమ్మద్ యాసీన్, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: ముస్లిం,





వృత్తి:కూలీ, అందరూ నారాయణపేట పట్టణానికి చెందినవారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు: ఐరన్ పైపు ప్లాస్టిక్ పైపు,కట్టెలు మరియు 5- సెల్ ఫోన్స్ .

నేరము యొక్క వివరాల ఇట్టి కేసును నారాయణపేట టౌన్ పోలీస్ వారు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో కేసు చేదించి నిందుతులను అరెస్టు చేయడం జరిగింది అని డీఎస్పీ నల్లపు లింగయ్య నారాయణపేట పోలీస్ స్టేషన్లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. నారాయ ణపేట పట్టణంలో నిన్న (తేది:03.02.2025) నాడు బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద జరిగిన హత్యకు సంబంధించిన 05గురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా, బయాన తాలూకా శీతల్పుర గ్రామానికి చెందిన వ్యక్తి తాను మరియు తన యొక్క బామ్మర్ది విక్రమ్ సింగ్ మరియు తనకు తోటి అల్లుడగు కారు అను ముగ్గురు నాలుగు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కొరకు తెలంగాణకు వచ్చి మహబూబ్నగర్లో ఉండి టైల్స్ పని చేసుకుంటూ జీవించేవారు. అందులో పిర్యాది మహబూబ్ నగర్ లో వుండగా మిగతా ఇద్దరు నారాయణపేట లో వుంటున్నారు.నిన్న ఉదయం 9 గంటలకు నారాయణపేట నుంచి తమ్ముడు వరస అయిన కారు అనే వ్యక్తి ఫోన్ చేసి విక్రమ్ సింగ్ చనిపోయినాడు అని తెలిపినాడు. ఇట్టి విషయం లో మృతుడైనటువంటి విక్రమ్ సింగ్ బస్టాండ్ నుంచి వెళ్తుండగా కొంతమంది పండ్ల వ్యాపారం చేసుకునే వ్యక్తులు మాదం బాలరాజు చింత గోపి దాసరి రాజు గుర్మిత్కల్ నరేష్ ఎం.డి రఫీ అని ఈ ఐదుగురు వ్యక్తులు తన యొక్క బామ్మర్ది ని ఏదో అనుమానంతో కాలేజీ గ్రౌండ్లోకి తీసుకువెళ్లి కొట్టి చంప వేసినారు అని తెలిసినట్టు ఫిర్యాదు చేయడం జరిగింది ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు కేసు ను సిఐ శివ శంకర్ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు చేదించి ఈ రోజు సత్యనరాయణ చౌరస్తా లో 5గురు నిందితులను అదుపులోకి తీసుకొన్నారు.నారాయణపేట పట్టణానికి చెందిన గోపి పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఇట్టి గోపి వద్ద కొంతమంది పిల్లలు పని చేస్తుంటారు. గోపి తన యొక్క పండ్ల వ్యాపారం అయిపోయిన తర్వాత రాత్రి సమయంలో తన పండ్లను జూనియర్ కాలేజీ గ్రౌండ్ కి పోయే దారిలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ గేటు సందులో రోజు పండ్లను భద్రపరుస్తాడు. అట్టి క్రమంలో కొన్నిసార్లు తన పండ్లను ఎవరో దొంగిలించినట్టుగా గమనించినాడు.అట్టి దాని గురించి అతని స్నేహితుడైన పెయింటింగ్ పనిచేసే బాలరాజు కూడా గమనించి ఇట్టి విషయాన్ని ధ్రువీకరించినాడు,తర్వాత గోపి వద్ద పనిచేసే రాజు,నరేష్ మరియు రఫీలు కలిసి ఈసారి అతను మళ్లీ దొంగతనానికి వస్తే, పట్టుకొని ఎలా అయినా కొట్టి చంపి ఎక్కడన్నా పడివేయాలి అనుకున్నారు. ఇలా చేస్తే ఎవరు కుడా మళ్ళి దొంగతనానికి రారు మరియు దొంగతనం చెయ్యాలన్నా భయపడతారు అని పథకం వేసుకున్నారు. పథకంలో భాగంగా ఎవరైనా వస్తే కొట్టడానికి అనుకూలంగా ఐరన్ రాడ్, ప్లాస్టిక్ పైపులు కొన్ని, వాటిని వీరు పండ్లు దాచే స్థలంలోనే దాచిపెట్టుకున్నారు. ఆ క్రమంలో నిన్న అనగా మూడు ఫిబ్రవరి 2025 రోజున తెల్లవారుజామున మృతుడు వీరు పళ్ళు దాచి ఉంచిన ప్రదేశం వద్ద ఉండడం గమనించిన బాలరాజు, వెంటనే ఫోన్లో రాజుకు మరియు గోపికి సమాచారం అందించగా వారు నరేష్ మరియు రఫీలకు సమాచారం ఇచ్చినారు. అందరూ కలిసి అందాజా నాలుగు గంటల సమయంలో వీరు పండ్లు దాచే ప్రదేశం వద్దకు చేరుకొని మృతున్ని అందరూ కలిసి కొట్టగా మృతుడు అప్పస్మారక స్థితిలోకి వెళ్ళాడు, తర్వాత మళ్లీ ఎక్కడ లేస్తాడు అని అతన్ని అక్కడే ఉన్న కిరాణా షాప్ ముందు పడుకోబెట్టినారు.ఉదయం వరకు మృతుడు లేవకపోవడంతో అతని చనిపోయినట్లుగా భావించి ముందే వేసుకున్న పథకం ప్రకారం గోపి ఒక ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తాగి పడి ఉన్నాడు అని చేర్పించినాడు.కానీ అతను అప్పటికే చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధరించంతో భయపడిన గోపి మరియు మిగతా నలుగురు అక్కడి నుంచి పారి పోయినారు.కేసు అయినది అని విషయం తెలిసి ఈరోజు నారాయణపేట పట్టణంలో సత్యనారాయణ చౌరస్తా ఉండగా పై ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడమైనది.వారి వద్ద నుండి మృతుని చంపడానికి ఉపయోగించిన ఐరన్ పైపు ప్లాస్టిక్ పైపు మరియు కట్టెలను,వారి వద్ద నుండి నేరం చేసేటప్పుడు వారు మాట్లాడిన 5 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని డీఎస్పీ తెలిపారు.కేసు చేదించిన అధికారులు, సిబంది సిఐ శివ శంకర్,ఎస్ఐ వెంకటేశ్వర్లు,పిసి లు రాములు,లింగమూర్తి, ఆంజనేయులు లను డి.ఎస్.పి అభినందించినారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టాలి







## -విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
## -పాఠశాల తనిఖీలో జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి:** విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టాలని,ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం బి కే లక్ష్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ నిర్వహించేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని,విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రాథమిక ప్రక్రియ,భాష నైపుణ్యాలను పెంపొందించేలా చూడాలన్నారు.పాఠశాలలోని కిచెన్ పరిసరాలను,స్టోర్ రూమ్ పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజన అందించాలని విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు మహిళా సంఘాలకు మాత్రమే అవకాశం కల్పించాలని,నాణ్యమైన గుడ్లను విద్యార్థులకు అందించాలని అన్నారు.విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థుల ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని,విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలు పాటించి మంచిగా చదువుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట అమరాబాదు తహసిల్దార్ శైలేంద్ర,పంచాయతీ సెక్రటరీ రమ్య,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నులపండగగా శ్రీ గట్టు తిమ్మప్ప రథోత్సవం

## అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ పద్మావతి, వెంకటేశ్వర స్వాముల కళ్యాణం
## భక్తుల గోవింద నామాలతో మారుమోగిన గట్టు తిమ్మప్ప కొండ





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాద్వార్ గ్రామంలో గట్టుపై కొలువుతీరిన శ్రీ గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులతో తెల్లవారుజాము నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కిటకిటలాడింది.. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై బాసిల్లుతున్న భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలువబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో రెండవరోజు మంగళవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం, తులసి పుష్పార్చనతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం 12 గంటలకు శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో మేళతాళాలతో భక్తులు స్వామివారిని గట్టు కిందకు తీసుకువచ్చి బ్రాహ్మణులు, ఆలయ అర్చకులు జాతర ఉత్సవాలకు విచ్చేసిన వేలాది మంది భక్తుల మధ్య శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వాముల వారి కళ్యాణం అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో కొండపైకి తీసుకువెళ్లిన వెంబడే వివిధ ప్రాంతాల నుంచి జాతర ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు కోనేటిలో స్నానాలు ఆచరించి తలపై గండజోతులతో భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ కొండపైకి వెళ్లి స్వామివారికి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించి దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామికి దాసంగాలు పెట్టారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించి పల్లకీలో మేళతాళాల మధ్య గోవింద నామాలు స్మరిస్తూ గట్టు కిందికి తీసుకువచ్చి రథోత్సవం చుట్టు ప్రదర్శనలు చేసి స్వామివారిని రథోత్సవం పై ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళారతి ఇవ్వడం జరిగింది. జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అంటూ రథోత్సవాన్ని లాగేందుకు పోటీపడ్డారు. దీంతో వేలాదిమంది భక్తుల మధ్య మాద్వార్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (గట్టు తిమ్మప్ప స్వామి) రథోత్సవం కన్నుల పండగగా జరిగింది. జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మక్తల్ ఎస్ఐ. భాగ్యలక్ష్మి రెడ్డి పోలీస్ ఇబ్బందితో ప్రతిష్ట ఏర్పాటు చేశారు. ఇట్టి కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు, ఆలయ పూజారి సురేందర్, అర్చకులు అరవింద చారి, మఠం కృష్ణచారి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కట్ట సురేష్,మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, కాచువార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజు,శ్రీనివాస్ రెడ్డి శంకర్, సత్యనారాయణ, విశ్వనాథ్,లక్ష్మయ్య, సౌరప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, నాగరాజ్, శేఖర్, రాజేందర్ గ్రామ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతన్నకు"తెలంగాణ చేనేత అభయ హస్తం"పథకం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**"తెలంగాణ చేనేత అభయ హస్త పథకం"లో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు(పొదుపు నిధి) పథకంను పునః ప్రారంభం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు మరియు సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము/ సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి మరియు దాన్ని సంబంధిత రంగుల అద్దకం/ డిజైనింగ్/వార్పింగ్/వైండింగ్ మరియు సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని,18 సంవత్సరాలు పైబడిన వారు కనీసం 50% చేనేత వృత్తి నుండి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల15వ,తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుండి 8% ఆర్ డి-1కు జమ చేసుకోవాలి.తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే 16% వేతనాలను సంబంధిత ఆర్ డి2 ఖాతాకు జమ చేయనున్నట్లు మరియు ఎట్టి పరిస్థితులలో ఆర్.డి డబ్బును 24 నెలల లోపు తీసుకొనుటకు అనుమతింపబడదని తెలిపారు.లబ్ధి పొందు చేనేత కార్మికుడు, సహాయ సంచాలకులు చేనేత మరియు జోలి శాఖ వారు ఉమ్మడిగా ఆర్ డి-1మరియు ఆర్ ది -2 ఎస్ బి ఖాతాలను జాతీయ బ్యాంకులో తెరువవలెనని అన్నారు.ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారుల మరియు అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయమునకు సమర్పించాలని తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీ గుంటి రంగస్వామి రథోత్సవం





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం లోని కర్నే గ్రామంలో వెలసిన శ్రీ గుంటి రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం రథోత్సవం కన్నుల పండువగా సాగింది. అశేషమైన భక్త జన జయ జయ ద్వానాల మధ్య ఆలయ ఆవరణలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రథాన్ని ముందుకు లాగారు. అంతకుముందు ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఎద్దుల బండి గిరిక పోటీలు, సాయంత్రం 6 గంటలకు పాలవుట్ల ఉత్సవం నిర్వహించనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ కి ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి





## -అసెంబ్లీలో మాట ఇచ్చాడు మాట నిలబెట్టుకున్నాడు
## -దట్ ఇస్ ద లెజెండ్ ఇన్ ద సీఎం రేవంత్ రెడ్డి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 04:** కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపినప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,అసెంబ్లీ సాక్షిగా కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు చేస్తాము అని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి,మంగళవారంరోజు మాట నిలబెట్టుకోవడం జరిగింది.అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకోవడం జరిగింది.

## విద్యార్థులకు ఆంగ్లం ఐ-పాస్ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



**- జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్**

**మరిపెడ,ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి):** జిల్లా 10వ తరగతి విద్యార్థులు ఆంగ్లంలో ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారిచే రూపొందించబడిన ఐపాస్ 2025 స్టడీ మెటీరియల్ ను మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు చేతుల మీదుగా 50 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి స్టడీ మెటీరియల్ దాత కిరణ్ ప్రసాద్ జుత్తి,అతనిని ప్రోత్సహించిన వరంగల్ ఎల్టా అధ్యక్షులు వంగర లక్ష్మణ్, మహబూబాబాద్ జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ ను అభినందించారు.అలాగే ఈ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించి ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ స్టడీ మెటీరియల్ పంపిణీలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఫంక్షన్ హాల్ అక్రమ లీజుపై కలెక్టర్ కు వినతి

**- బిఎస్పీ జిల్లా ఇంచార్జి, పసులాది ముఖేష్, ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామం లక్నవరం క్రాస్ వద్ద గతంలో దళితులకు ఇచ్చిన భూమిని ప్రభుత్వం తీసుకొని అక్కడ ప్రభుత్వ వంటశాల నిర్మించారని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ జిల్లా ఇంచార్జి పసులాది ముఖేష్ తెలిపారు.అది నిరుపయోగంగా ఉన్నదని గ్రామపంచాయితీ కార్యదర్శి,గ్రామ స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీఓ గ్రామస్తుల సమక్షంలో ఫంక్షన్ హాల్ జిపి ఆధ్వర్యంలో ఉండే విధంగా తీర్మానం చేశారని అన్నారు.కానీ దానిని అధికార దుర్వినియోగంతో ఎవరికి తెలియకుండా ఒకరికి లీజుకు ఇచ్చారని,అట్టి లీజు విషయం తెలియపరచాలని సంబంధిత అధికారులను ఆడిగినప్పటికీ నెల రోజుల నుండి సమాధానం రావడం లేదని దాటవేస్తున్నారు.మరో సారి బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ..ఈ విషయమై కలెక్టర్ దగ్గరికి వచ్చిందని,కానీ ప్రాపర్ గా జరగలేదన్న విషయం తనకు తెలియదని,ఇట్టి విషయంపై ఎంక్వైరీ చేపిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.అధికార దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం



**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.యమున**

**మంగపేట, ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి ):**నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం అని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. యమున అన్నారు.మంగపేట మండలం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డా. యమున ఏఎన్ ఎంలు ఆశాలు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 10 తేదీన మరియు 17 తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించే కార్యక్రమం లో నులిపురుగుల గురించి, వాటి వలన వచ్చే ఆరోగ్య సమస్యలపై ఏఎన్ఎంలకు, ఆశాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అలాగే 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకి ఆల్బెండజోల్ మాత్రలను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, శైలజ పి హెచ్ ఎన్ , పద్మ హెచ్ వి , ఏఎన్ ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## మూడు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సూచన



**మంగపేట, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ):**రానున్న గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు సర్పంచ్, వార్డ్, ఎంపీటీసీ/జడ్పీటీసీ 2025 ఎలక్షన్ లో భాగంగా మంగపేట మండలంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం ఎంపిడిఓ భద్రు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా కొత్తచీపురు దుబ్బ,శనిగకుంట, తొండ్యాల లక్ష్మి పురం లో మూడు కొత్త పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయాలని మండలంలోని వివిధ పార్టీ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ వెంటనే చేపట్టాలి

**- అవినీతికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- గ్రామసభలు అవినీతిపై తీర్మానాల తనిఖీ రికార్డులను పునః పరిశీలించాలి**

**- విచారణ కమిటీ వెంటనే విచారణ ప్రారంభించాలి: ప్రజా సంఘాలు**



**మరిపెడ,ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీలు జనవరి 27న నీలికృతి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ పై అవినీతి ఆరోపణలు జరగగా సుమారుగా 8లక్షల రూపాయల అవినీతికి పాల్పడినట్లు గ్రామ సభలో అధికారులు ధ్రువీకరించారు. అదేవిధంగా జనవరి 29 30వ తారీకులలో మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఓ పిడి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సామాజిక తనిఖీలు రికార్డులు పరిశీలించి సుమారుగా 1,22,000 విలువైన పనులలో అవినీతి జరిగిందని రికవరికి ఆదేశాలు జారీ చేశారు.కానీ గ్రామస్థాయిలో భారీ అవినీతి ఆరోపణలు జరిగిన విషయంపై పలు పార్టీ సంఘాల సభ్యులు ప్రజాసంఘాలు ఫిర్యాదులు మేరకు విచారణ కమిటీకి ఆదేశించడం జరిగింది.విచారణ అధికారులైనటువంటి మండల ఎంపీడీవో వెంటనే విచారణ ప్రారంభించి గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణకు వస్తే దానికి సంబంధించిన ఆధారాలు రికార్డులతో చూపిస్తామని మిగిలిన సొమ్ము కూడా రికవరీ చేసి భారీ అవినీతికి పాల్పడిన నీలికుర్తి అసిస్టెంట్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాము. అందుకు సహకరించిన టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఓ తదితర అధికారులపై కూడా చర్యలకు డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అందరు బాధ్యులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మరిపెడ మండలం బాధ్యులు బాణాల రాజన్న బికేఎం యు మరిపెడ మండల బాధ్యులు మారగాని బాలకృష్ణ,ఏఐకేఎంఎస్ బాధ్యులు ఆలకుంట్ల సాయిలు,సిఐటియు నాయకులు ఎండి అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**

**- కొండ ఉప్పలయ్య మండల అధ్యక్షులు**

**- సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రం దహనం**






**మరిపెడ,ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో తెలంగాణ పూసే లేదుబడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండివీరన్నఅన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాన్ని దహనం చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న మాట్లాడుతూ వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని తెలిపారు.దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు.రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,ఐఐఎం,హైస్పీడ్ రైల్వే ట్రాక్లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు .ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోతరూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటా యించారని సాదుల శ్రీనివాస్ వివరించారు.వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు.ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు.ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్తూనే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు.దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు.ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు,రహదారులు, తాగునీరు,విద్య,వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దళితులకు 16 శాతం కేటాయించాల్సి ఉండగా,ఐదు శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. గిరిజనులకు ఏడు శాతం నిధులు కేటాయింపు నకు బదులు రెండు శాతం కేటాయించారని తెలిపారు.విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు మూడు శాతంలోపే కేటా యింపులున్నాయని పేర్కొన్నారు. పారి శ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయి తీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్ను పారి శ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్య లను నిరోధించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న,పసుపులేటి పుష్పాక ముత్తయ్య,యాదగిరి,బండ వీరస్వామి, సురబోయిన బిక్షం,కామిండ్ల వెంకన్న, సుంకర వెంకన్న,శ్రీను,కొమ్ము శ్రీరాములు,గంట భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ కేంద్రం ప్రవేశపెట్టింది..

**నిరుపేదలకు వరాలిచ్చే బడ్జెట్**

**నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి**



**దామెర, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** పేద, మధ్యతరగతి ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ కేంద్రం ప్రవేశపెట్టిందని, నిరుపేదలకు వరాలిచ్చే బడ్జెట్ ను కేంద్రం ప్రవేశ పెట్టిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం దామెర మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హాజరై బిజెపి నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ నభూతో నభవిష్యత్ లా ఉందన్నారు. పేద మధ్య తరగతి వారికోసమే చేసిన బడ్జెట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. 12లక్షల ఆదాయ పన్ను పరిమితి విధించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు పక్షపాతి గా నరేంద్ర మోడి వ్యవహారించారని కొనియాడారు. కోటి 74 లక్షల బడ్జెట్ వ్యవసాయ రంగానికి, 6 కొత్త పథకాలు ప్రజల కోసం ప్రారంభించనున్నారని చెప్పారు. పండ్లు, కూరగాయల అభివృద్ధికోసం, వ్యవసాయ రంగ పరిశోధనల కోసం, విద్యా రంగానికి, ఆరోగ్య , యువత ఉపాధికి పెద్ద పీట వేసిన బడ్జెట్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పవుడాల మధుకర్, వేల్పుల సుధాకర్, పిట్టల రమేష్, ఏక్కలదేవి రమేష్, కనుకుంట్ల లక్ష్మణరావు, గండు పరుశురాం, కొట్టే రాజు, దామెర పృథ్వీరాజ్, పురాణం కార్తీక్, బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు కనుకుంట్ల క్రాంతి, అన్నబోయిన రోహిత్, చెక్క సతీష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కడారి ప్రభాస్



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04ప్రజా జ్యోతి...** .ఎమ్మార్పీఎస్ భీమదేవర పల్లి మండల అధ్య క్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కడారి ప్రభాస్ నియమితుల య్యా రు. మండలంలోని ముల్కనూరులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మం డల సమావేశం ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమా మ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే ‘వేల గొంతులు లక్ష డప్పుల’ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో ఐలపాక స్వామి, పార్నందుల మహేందర్, గజ్జల వెంకటస్వామి, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, కనకం రాజ్ కుమార్, దిలీప్ ,రమేష్ గజ్జల రవీందర్ తదితరులు ఉన్నారు.

## మంచి ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ జయించవచ్చు ..

**సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమార్**



**దామెర, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** మంచి ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ జయించవచ్చని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యం సాయి కుమార్ తెలిపారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురష్కరించుకొని దామెర క్రాస్ రోడ్డు నందు గల ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వరంగల్ న్యాయ మూర్తి సాయి కుమార్ మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు బాధపడవలసిన అవసరం లేదన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, నిత్యం వాకింగ్ వల్ల క్యాన్సర్ మహమ్మారిని జయించవచ్చు అని తెలిపారు. క్యాన్సర్ చికిత్స కొరకు ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, డాక్టర్ల సూచనలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చాన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ప్రతిమ హాస్పిటల్ డైరెక్టర్ అవినాష్ తిప్పని, హాస్పిటల్ సిబ్బంది, వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు జాతీయ స్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### మార్కెటింగ్ కోసం అవసరమైన మద్దతు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### మినీ సరస్ ఫెయిర్ 2025 ప్రారంభం





**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** గ్రామీణ స్వయం సహాయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపార వెత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సహాయ మహిళా సంఘాలు తయారు చేసిన చేనేత, హస్త కళల, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన మిని సరస్ ఫెయిర్ 2025 ఆమె ప్రారంభించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారి నల్గొండ లో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా సంఘాల కోసం సరస్



ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల్ని సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్ లైన్ మార్కెట్ లో కూడా మార్కెటింగ్ చేయాలని సూచించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన అనేక సంస్థలు ఆ తర్వాత నాణ్యత, మార్కెటింగ్ తో పెద్ద కార్పొరేట్ కంపెనీలుగా ఎదిగాయని జిల్లా కలెక్టర్ ఉదాహరణలతో తెలియజేశారు. అందుకోసం అవసరమైన అన్ని రకాల మద్దతు జిల్లా యంత్రాంగం నుంచి ఉంటుందని హామీ ఇచ్చారు. సాధారణ ప్రజలతోపాటు ప్రభుత్వ సిబ్బంది, అధికారులు కూడా మినీ సరస్ సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రదర్శనలో ఉన్న స్టాళ్లను సందర్శించి వివారాలు అడగడంతో పాటు ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ప్రతినిధులను ఉత్సాహ పరిచారు. అనంతరం పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ పి డబ్ల్యూ జాన్సన్ మాట్లాడుతూ తెలంగాణలో నల్గొండ జిల్లా గ్రామీణ మహిళా సంఘాలు అభివృద్ధిలో ముందు ఉన్నాయని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో మాత్రమే నిర్వహించే సరస్ ప్రదర్శనను తొలిసారి నల్గొండ లో ఏర్పాటు చేయడం పట్ల ఆయన జిల్లా అధికారులను అభినందించారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు జి. కోటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణ వేణి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎన్.పద్మ , పరిశ్రమల శాఖ జీ ఎంవి.కోటేశ్వర రావు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 8 వరకు సరస్ ప్రదర్శన...గ్రామీణ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన ఈ నెల 8 వ తేదీ(శనివారం) వరకు నల్గొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కొనసాగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు. వందకు పైగా స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం సందర్శకుల కోసం కళా ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకోవాలి

### 45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకుని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని సూర్యాపేట 45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.మంగళవారం నాడు విద్యానగర్ లోని గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ,బిపి,షుగర్ పరీక్షలను గండూరి పావని కృ పాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2016 లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రములో టిబి వ్యాధిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో టిబి వ్యాధి పరిక్షలు,నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారని,దాని ఫలితంగా టిబి వ్యాధిని 75 శాతం వరకు అరికట్టడం జరిగిందని అన్నారు.నేడు కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి,షుగర్ పరిక్షలను ఉచితంగా చేసి,టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఇస్తారని అన్నారు.టిబి వ్యాధిని ప్రాధమిక దశలోనే గుర్తించాలని లేకపోతే శరీరంలో వ్యాపించి జీర్ణవ్యవస్థ ను దెబ్బతీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లానాయకులు గండురి కృపాకర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి,దేవిరెడ్డి రవీందర్ రెడ్డి,గుడిపూడి వెంకటేశ్వర రావు,బెజగంఫణి,మిట్టపల్లి రమేష్,బజ్జూరి శ్రీనివాస్,డాక్టర్ శివప్రసాద్,సూపర్ వైజర్ ఏకస్వామి,సుష్మ ల్యాబ్ టెక్నిషియన్,ఎస్ పిఎల్ఇ వెంకట్,ఆశా కార్యకర్తలు విజయ,మణెమ్మ,శ్రీలత,కుక్కడపు భిక్షం,సందీప్,కళ్యాణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో "పర్యవేక్షణ" కరువు

### వార్డెన్ లకు అదనపు బాధ్యతలు

### అమలుకు నోచుకోని కామన్ మెనూ

### విద్యార్థులకు న్యాయం చేయని పరిస్థితి

### పరీక్షలు దగ్గర పడుతున్నా పట్టింపు కరువు

### వార్డెన్ పోస్టుల భర్తీ ఎప్పుడో.?



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టి, బిసి సంక్షేమ శాఖల వసతి గృహాలపై వార్డెన్ ల పర్యవేక్షణ కరువైంది. గత కొంతకాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ కావడంలేదు. ఖాళీలు ఉన్న చోట వేరే వార్డెన్లకు అదనపు బాధ్యతల్ని అప్పగించి వారితోనే వసతి గృహాల నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కామన్ మెనూ అమలు, వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవుతున్నారో గమనించడం వీరికి రెండు చోట్ల కష్టమవుతోంది. పూర్తిస్థాయి న్యాయం చేయలేని పరిస్థితి తలెత్తింది.

జిల్లాలో 58 ఖాళీలు... నల్లగొండ జిల్లాలో 59 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు లు ఉండగా అందులో సుమారు 5వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. 59 మంది వసతి గృహ వార్డెన్లకు గాను 27 మంది రెగ్యులర్ వసతి గృహ వార్డెన్లు ఉండగా మిగతా 32 వసతి గృహాల బాధ్యతలను వీరికే అప్పగించి వారితోనే నెట్టుకొస్తున్నారు. ఇక బిసి వసతి గృహాలు 46 ఉండగా అందులో సుమారు 8 వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. బీసీ వెల్ఫేర్ కు సంబంధించి 46 మంది వార్డెన్లకు గాను గత కొంతకాలంగా 27 మంది వార్డెన్ లు ఉండగా గత ఆగస్టు నెలలో జరిగిన బదిలీలలో భాగంగా భువనగిరి జిల్లా నుండి నల్లగొండకు ముగ్గురు వార్డెన్లు వచ్చారు. దీంతో ప్రస్తుతం 30 మంది రెగ్యులర్ వార్డెన్ లు ఉండగా 16 వసతి గృహాలు ఇన్చార్జిలతోనే కొనసాగుతున్నాయి. ఎస్టీ వసతి గృహాలకు సంబంధించి నల్లగొండ జిల్లాలో 31 వసతి గృహాలు లు ఉండగా అందులో సుమారు 3 వేల మంది విద్యార్థులు వసతి పొందుతుండగా 31 వసతి గృహ వార్డెన్లకు గాను 16 మంది రెగ్యులర్ వార్డెన్లు ఉండగా ఐదుగురు కాంట్రాక్ట్ వార్డెన్ లు ఉన్నారు. వీరు గత 2010 నుండి కాంట్రాక్ట్ వార్డెన్లు గా కొనసాగుతున్నారు. మిగతా పది వసతి గృహాలు ఇన్చార్జిల తో నే నడుస్తున్నాయి. మొత్తం నల్లగొండ జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి 58 వార్డెన్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి.

అదనపు బాధ్యతలతో సతమతం..అదనపు బాధ్యతలతో వార్డెన్లు నలిగిపో తున్నారు. వారి రెగ్యులర్ వసతి గృహాలను చూసుకొని ఇంచార్జ్ వసతి గృహాలకు వెళ్లాలంటే సమయం సరిపోక సతమతమవుతున్నారు. అక్కడ చూసుకొని ఇక్కడికి రావాలంటే ఒకరోజు పూర్తయిపోతుందని వాపోతున్నారు. ప్రభుత్వం ఇటీవల కామన్ మెనూ ప్రకటించింది. భోజనం వికటించిన ఘటనలతో పై అధికారుల తనిఖీలు పెరిగాయి. పదవ తరగతి విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన సమయమిది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వార్డెన్లు అందుబాటులో ఉంటేనే పిల్లల్ని పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. మంచి ఫలితాలు సాధించాలంటే అన్ని చోట్ల వార్డెన్లు ఉండాల్సిన అవసరం ఉంది.

భర్తీ ఇంకెప్పుడో...? ప్రభుత్వం ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడమే కాకుండా పరీక్ష పూర్తి చేసింది. ఫలితాలను సైతం వెల్లడించింది. కానీ నియామకాలు చేపట్టడంలేదు. మంచి ర్యాంక్ సాధించిన వారు ఎప్పుడు పిలుస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఇకనైనా ఖాళీల భర్తీకి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులను వివరణ కోరగా త్వరలో ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. సరిపడా వార్డెన్లు లేక సతమతమవుతున్నామని కొత్త వార్డెన్ల నియామకం జరిగితే తప్ప విద్యార్థులకు న్యాయం జరిగే అవకాశం లేదని వారు పేర్కొనటం గమనార్హం.

# బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టం చేయాలి



### డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ పై మేధావులతో మీటింగ్ జరపాలి

### కులగణనపై ప్రభుత్వం తొందరపాటు చర్యలొద్దు

### సర్వే లెక్కలను ప్రజలకు బహిర్గతం చేయాలి

### బీసీ రిజర్వేషన్లు పెంచాలి

### బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ ప్రజాపతి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తమిళనాడు తరహాలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం కాకుండా చట్టంచేసి కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు నివేదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ ప్రజాపతి డిమాండ్ చేశారు. బీసీ కుల గణన సర్వేపై కోదాడ పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో బీసీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభు త్వం సేకరించిన కులగణన లెక్కలను తక్షణమే ప్రజల ముందు బహిర్గతంచేయాలని సూచించారు. కుల గణన లెక్కలపై బీసీ సంఘాలు, మేధావులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ ఉప సంఘం అంటూ హడావిడి చేస్తూ గందరగోళ స్థితిలో నిర్ణయాలు తీసుకోవ ద్దని, ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చట్టపరమైన అవరోధాలు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటుకు నివేదించే బీసీ కులగ ణన జనాభా లెక్కలు శాస్త్రీయ బద్ధంగా, న్యాయబద్ధంగా శాసన ప్రక్రియ ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణనపై మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటివరకు ఎవరితోనూ చర్చిం చలేదని, బీసీ సంఘాలు, బీసీ మేధావులు, న్యాయ నిపుణులతో చర్చించకుండా మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయాలు ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. తమిళనాడు తరహాలోనే వ్యవహరించి రిజర్వేషన్లకు కావాల్సిన అన్ని ప్రక్రియ లను సంపూర్ణంగా అమలు చేసే దిశగా వెళ్లాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను ప్రారంభించడం హర్షనీయమని ఆ కుల గణన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తేనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ సంఘం నాయకులు బెల్లంకొండ కాశయ్య గౌడ్, మద్దుల సత్యనారాయణ యాదవ్, దార్ల గోవర్ధన్.

# రంజాన్ సమీపిస్తున్న వేళ... మస్జిద్ సరాయే మీరాలం లో ఏర్పాట్లకై చర్యలు తీసుకోవాలంటూ....!



### - సబ్ కలెక్టర్ కు మస్జిద్ సభ్యుల వినతి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( ప్రజాజ్యోతి ):** రంజాన్ మాసం సమీపిస్తున్న వేళ మిర్యాలగూడ పట్టణం లోని పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలో వున్న సరాయే మీరాలం మస్జిద్ లో వసతులు ఏర్పాటు చేయాలని మస్జీద్ కమిటీ సభ్యులు మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మస్జిద్ కమిటీ పదవీ కాలం 16 నవంబర్ 2024న ముగిసిందని, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డుదన్నారు. ఇప్పటివరకు బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదన్నారు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుంద న్నారు. ఉపవాస దీక్షల సమయంలో ముస్లింలు ఇబ్బంది పడకుండా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా సబ్ కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. మస్జిద్ కమిటీ మాజీ సభ్యులు ఎండి.అస్లాం, ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్లా, ఎంఎ.సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి. జహంగీర్, ఎండి మోహిద్, ఖాజా హమీదుద్దీన్, ఎస్కే.అయూబ్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో అంకెలు తప్ప ఆచరణలో దళితులు అభివృద్ధి శూన్యం

### కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటేపాక కృష్ణ




**నకిరేకల్, ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి) :** 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో రూ. 50,65,345 కోట్ల తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అంకెల్లో తప్ప ఆచరణలో దళితులు అభివృద్ధికి చేసింది శూన్యమేనని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ విమర్శించారు. మంగళవారం స్థానిక ఎన్ఆర్ భవనంలో కెవిపిఎస్ టౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా తమాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. కేంద్ర బిజెపి సర్కార్ గత పదేళ్లుగా కాగితాల్లో అంకెలను పెంచుతూ నాడు ఖర్చుల పెంచుతూ దళితులకు అన్యాయమే చేస్తుందని ఆయన విమర్శించారు. 20శాతం జనాభా కలిగిన దళితులకు 16శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద 1,68,478 కోట్ల రూపాయలు సంక్షేమ బడ్జెట్ లో 13,611 కోట్ల రూపాయలు కేటాయించగా అంబ్రెల్లా బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించారని చెప్పారు. మొత్తం బడ్జెట్లో సుమారు 8000 కోట్ల రూపాయలు రివైజ్ చేశారని దీని వల్ల దళితులకు అన్యాయం జరిగిందన్నారు .2024 - 25 బడ్జెట్లో 1,65,597,70 కోట్ల రూపాయలు కేటాయించి ఇప్పుడు ప్రస్తుతం 2025 -26 బడ్జెట్లో కేవలం 3000 కోట్ల రూపాయలు మాత్రమే పెంచారని చెప్పారు. అది కూడా జనాభా దామాషా ప్రకారం పెంచలేదన్నారు. దళితుల బడ్జెట్ ను అంబ్రెల్లా స్కీం ప్రకారంగా 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారని మొత్తం బడ్జెట్ ను ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించి బడ్జెట్ అంతా ఒకచోట ఫుల్ చేసి కేవలం దళితుల సంక్షేమ కోసమే, వారి ప్రత్యక్ష ప్రయో జనాల కోసమే ఖర్చు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత దళితేతరులకు ఖర్చుపెట్టిందన్నారు. రోడ్లు భవనాలు పార్కులు వీటన్నిటి అభివృద్ధి కోసం దళితుల బడ్జెట్ ను ఖర్చు పెట్టారని విమర్శించారు దళితుల విద్య, వైద్యం, ఉపాధి మంచినీటి సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యుత్ దీపాల సౌకర్యం కోసం దళితుల బడ్జెట్ ను ఖర్చు చేయలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించబడటం లేదన్నారు దళితులు నేటికీ అక్షరా స్యతలో 64 శాతం దగ్గర ఆగిపోయారని వారి అక్షరాలతో అభివృద్ధి కోసం చేసింది శూన్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళలు 30 శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోకుండా ఇల్లు ఉత్పత్తికి నోచుకోవడం లేదన్నారు. దుర్భర పరిస్థితిలో ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ ను అంకెల్లో పెంచుతూ వాటిని ఖర్చు చేయడంలో గోరంగా విఫలం అవుతుంది అన్నారు. మొత్తం దశాబ్ద కాలంలో కేంద్రం లోని బిజెపి సర్కార్ దళితుల కోసం కేటాయించిన బడ్జెట్ ఖర్చు చేసిన నిధులు దళితుల సంక్షేమానికి జరిగిన ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు వంటేపాక నాగార్జున, రాములు, వి. జమదగ్ని, కే. సత్యపాల్, పీ. సైదులు, కే. మధుసూదన్, డి. లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు



### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో... భారీ ఎత్తున బహిరంగ సభ

**రామారెడ్డి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు బహిరంగ సభ వాల్ పోస్టర్లు కన్నపూర్ గ్రామంలో ఆవిష్కరణ జరిగినది. లక్ష డప్పులు వెయ్యి గొంతుక ల బహిరంగ సభ ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వివిధ కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయగలరని మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు చేసి ఆకలికేకల ప్రోగ్రాం నాలుగు కిలోల నుండి ఆరు కిలోల వరకు బియ్యం పేద ప్రజలకు అందించబడుతున్నాయి. మందకృష్ణ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం చాలా సంతోషం కలిగింది. తదుపరి కన్నపూర్ గ్రామంలో మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కార్యదర్శి కోత్తుల యాదగిరిరామారెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇనుగుర్తి రాజా నరసయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కాస్తూరి శైలజ, రామారెడ్డి మండల గ్రామం అధ్యక్షులు ముట్లకు ఎల్లయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలు బాధాపురం లావణ్య, కన్నపురం గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న లింగం, కర్రుల రాజారాం, రవి, బాలరాజు, కుంటుల్ల నర్సయ్య, కర్యాల చిన్నరాజయ్య, కులంగి రాజవ్వ, పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం విరాళం




### లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ స్వామి

**రామారెడ్డి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఉన్నత జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం ఉపాధ్యాయులు 26 జనవరి రోజున భూంపల్లి గ్రామ వాస్తవ్యులైన స్వామి (సాయి రెడ్డి) ఉపాధ్యాయ బృందం అడగగా వెంటనే స్పందించి. విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రధాన ఉపాధ్యాయులు లోకేశ్వర్ ఆధ్వర్యంలో లక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి విద్యార్థులకు అల్పాహారానికి అయ్యే ఖర్చు 8600 రూపాయలను విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ మాట్లాడుతూ అడగగానే విద్యార్థులకు అల్పాహారం అందజేయడం సంతోషకరంగా ఉందని 26 జనవరి కి కూడా ఆటల పోటీల్లో విద్యార్థులకు ప్రైజులు కావాలని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అడగగానే విద్యార్థులకు నేనున్నానని తనకు తోచినంతగా సహకారం అందించడం పట్ల భూంపల్లి గ్రామస్తులు లక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి ని అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాసి గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని లక్ష్మీ ఆగ్రోఇండస్ట్రీ చైర్మన్ స్వామి సాయి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ స్వప్న రాజా గౌడ్. ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్. ఉపాధ్యాయులు హైమావతి లక్ష్మీనారాయణ ముత్తన్న. ఉమాదేవి. మాలతి. పిటి రమ్య చింతాల లింగం తదితరులు పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యం వాహనాల సీజ్

### 65 సైలెన్సర్ వాహనాలు

### యజమానులపై మోటార్ వాహన చట్టం



**రామారెడ్డి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా చౌక్ వద్ద, గత నెల రెండు నెలల నుండి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో అధికంగా శబ్ద కాలుష్యాన్ని కలిగించే మోటార్ సైకిల్ యొక్క సైలెన్సర్లను తీసి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టానికి అనుగుణంగా కేసులు నమోదు చేసి, అట్టి వాహనాల నుంచి దాదాపుగా 65 సైలెన్సర్లను సీజ్ చేయగా, వాటిని ఎ.ఎస్.పి, చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీ కామారెడ్డి ఆధ్వర్యంలో, రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. తదుపరి ఏఎస్పీ, మోటార్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సెర్ లను వాడటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, శబ్ద కాలుష్యం చేయకూడదని చెపుతూ,ఇక మీదట పట్టణములో గాని, ఇతర ప్రాంతాలలో గాని అధిక శబ్ద కాలుష్యాన్ని కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వాడిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ శ్రీరామ్, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# లిటిల్ స్కాలర్ హై స్కూల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ

### ప్రపంచ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

### పద్మపాణి స్వచ్ఛంద సంస్థ కామారెడ్డి

**రామారెడ్డి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** పద్మపాణి స్వచ్ఛంద సంస్థ, కామారెడ్డి లిటిల్ స్కాలర్ హై స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం,ర్యాలీ లిటిల్ స్కాలర్ హై స్కూల్ నుండి నిజాంసాగర్ రోడ్ నుండి జీవదన్ స్కూల్ నుండి లిటిల్ స్కాలర్ స్కూల్ వరకు నిర్వహించడం జరిగింది. కామారెడ్డి లో పద్మపాణి స్వచ్ఛంద సంస్థ మరియు లిటిల్ స్కాలర్ స్కూల్ సంయుక్తంగా ప్రపంచ క్యాన్సర్ పైన అవగాహన, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 04 ఈ య్నెక్క ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని అన్ని దేశాల్లో జరుపుకోవడం సందర్భంగా




ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది క్యాన్సర్ తో చిన్న పిల్లలు, పెద్ద వాళ్ళు కుడా బాధపడుతున్నారు. క్యాన్సర్ లక్షణాలు బరువు తగ్గడం,జ్వరం, అలసట, శరీరంలో మార్పులు, రక్తస్రావం జరగడం శరీరంలో ఏదైనా భాగం గట్టిగా మారిపోవడం



క్యాన్సర్ లక్షణాలను మొదట గుర్తించి పరీక్షలు చేసుకుని మొదటి దశలోనే చికిత్స చేసుకోవడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మపాని సొసైటీ డైరెక్టర్, స్వర్ణలత, కోఆర్డినేటర్ వినాయక్, గౌతమి, గోపాల్, వినోద్ స్కూల్, యాజమాన్యం పున్న రాజేశ్వర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జోగిని ఒంటరి మహిళలకు ఆరు గ్యారంటీల్లో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి

### బహుజన లెఫ్ట్ మహిళా సంఘం

### రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యూడల్ వ్యవస్థ సృష్టించిన జోగిని వ్యవస్థకు బలైపోయిన ఎస్సీ, బిసి మహిళలకు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో జోగిని ఒంటరి మహిళలకు మొదటి, ప్రాధాన్యతగా ఎన్నిక చేసిన అమలు చేయాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత రాష్ట్ర ప్రభుత్వాణన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సబ్బని లత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న జోగిని కుటుంబాలకు గ్రామాల వారీగా ప్రత్యేకంగా గుర్తించి ప్రతి జోగిని కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో జొగిని కుటుంబ సభ్యులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని,విద్య అర్హత లేని కుటుంబానికి స్వయం ఉపాధి కోసం జోగిని మహిళల కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పిన కింద 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. గతంలో



జోగిని మహిళలకు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన విధంగా,మిగిలి పోయిన వారికి మూడెకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, రేషన్ కార్డు లేని కుటుంబానికి తక్షణమే మంజూరు చేసి కుటుంబానికి 35 కిలోల బియ్యం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జోగిని వ్యవస్థ నిర్మూలనకు నియమించిన జస్టిస్ రఘునాథ్ రావు ఏక సభ్య కమీషన్ సిఫార్సులను అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా,డివిజన్ నాయకులు విమల,ప్రమీల,శంకర్,బోజమ్మలతోపాటు నంది పేట,బీంగల్, కమ్మర్ పల్లి, ,మోర్తాడ్,బాల్కొండ,డొంకేశ్వర్, ఆర్మూర్ మండలాల నుండి జోగిని ఒంటరి మహిళలు హాజరయ్యారు.

# దేశానికి క్యాన్సర్ పెను సవాలుగా మారింది



### . . . ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**సర్వేకల్ క్యాన్సర్ దేశానికి ముఖ్యమైన ప్రజారోగ్య సవాలుగా మారనున్నదని,దీనిని నివారించడానికి ప్రభుత్వం ,సామాజిక సేవా కార్యకర్తలు,కృషి చేయాలని ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా దాస్ నగర్ లోని మహిళ రెసిడెన్షియల్ కాలేజ్ లో మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ , తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన క్యాన్సర్ అవేర్నెస్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్యాన్సర్ నివారణ కు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని,మందుల ధరలను నియంత్రించాలని,అప్పుడే నానాటికి పెరుగుతున్న క్యాన్సర్ ను అరికట్టవచ్చు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ తాను క్యాన్సర్ని జయించానని,ముందుగా గుర్తించి క్యాన్సర్ని అరికట్టవచ్చని ఆయన అన్నారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ ప్రమాదకరంగా మారాయని వాటిని ముందుగా గుర్తించి నివారించుకోవచ్చని,ప్రభుత్వం ఉచితంగా క్యాన్సర్ వ్యాక్సినేషన్ మహిళలకు అందించాలని ఆయన కోరారు. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి మాట్లాడుతూ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఇందూరు క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో అనేక క్యాంపులు నిర్వహించామని,విద్యార్థులు అయిన మీరు గ్రామాలలో మీ తల్లిదండ్రులకు,సమాజానికి క్యాన్సర్ ప్రమాదాన్ని గురించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ నందు ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు కే రామ్మోహన్రావు ,మదన్మోహన్,ఈవిల్ నారాయణ,అద్దంకి ఉషాన్,కళాశాల సిబ్బంది,అత్యధికంగా విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్- 2025 జిల్లాకు 26 పతకాలు



### . . . పతకాలు సాధించిన పోలీసులను అభినందించిన ఇంచార్జి కమిషనర్ సింధూశర్మ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర 3 వ పోలీస్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్- 2025 కరీంనగర్ లో జరిగింది. పోలీస్ మీట్ లో బాసర జోన్-2 తరపున నిజామాబాద్ క్రీడాకారులు సత్తా చాటడం జరిగింది. వివిధ రంగాలలో 61 మంది క్రీడాకారులు పాల్గొని 26 పతకాలు సాధించారు. క్రీడాకారులను నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ అభినందించినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి,అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) కె. రామ్ చందర్ రావ్ ,స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి







శ్రీనివాసరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు హెచ్ .సతీష్(అడ్మిన్) ,యు. తిరుపతి (ఎంటిఓ) కె. శ్రీనివాస్ (వెల్ఫేర్),శేఖర్ క్రీడాకారులు కలరు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్





### ఎడపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, ఫిబ్రవరి 04 :** శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

ఎడపల్లి పీ.హెచ్.సీ తనిఖీ...అంతకుముందు కలెక్టర్ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏ.ఎన్.సీ పరీక్షలు చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.



# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మల్ల బందిగా మారింది!

**ఇచ్చిన్న హామీల అడుగబోతే అక్రమ అరెస్టులు రేవంత్ రెడ్డి బెదిరింపులు!**

**తెలంగాణ ప్రజల ఆలోచన విధానమే కేసీఆర్!**

**స్థానిక సంస్థలల్లో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పితేనే రేవంత్ రెడ్డి మెడలు వంగుతయ్!**





**చిన్నకోడూర్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రజల ఆలోచన విధానం వారి యొక్క ఆకాంక్షనే కెసిఆర్. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల సమన్వయకర్త పాల సాయిరాం అన్నారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు మండలంలో జెండా పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న. సందర్భంగా అనంతసాగర్, చర్ల అంకిరెడ్డిపల్లి .గ్రామాలలో జండా కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన .ముఖ్యఅతిథి గా పాల్గొని సందర్భంగా రాధాకృష్ణ శర్మ, పాల సాయిరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఆంధ్ర వలసవాదుల చేతిలో తెలంగాణ ప్రజలు నలిగిపోతున్న తరుణంలో కేసీఆర్. ఉద్యమం చేపట్టి 15 సంవత్సరాలుగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తాగు సాగు నీరు అందించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి అనాదికాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి అటు రైతులకు సాగునీరు. ఇటు ప్రజలకు తాగునీరు అందించడమే కాకుండా రైతులకు రైతు బందు రైతులకు ఇన్సూరెన్స్ లక్ష రూపాయల రుణమాఫీ .వృద్ధులకు రెండువేల పింఛన్ .గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం డెలివరీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు చేపట్టి ప్రజలను ఆదుకున్న మహా నాయకుడు కేసీఆర్ గారేనని కల్లబొల్లి మాటలతో ఇవాళ. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మైమార్పించి సాధ్యం కానీ హామీలతో నమ్మపలికి అధికారం చేపట్టి ఇవాళ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో .ప్రజల పక్షాన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా పేగులు మెడకేసుకుంటానని మాట్లాడడం రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని అతని గుండాయిజానికి నిదర్శనమని వారు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇయ్యాల కట్టి ఉండకుంటే ప్రజలకు రైతులకు నీళ్లు అందేవా దీనికి సమాధానం రేవంత్ రెడ్డి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, బోడిగే సదానందం, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, భూంపల్లి బాపురెడ్డి, ఇన్చార్యులు బాలయ్య, నరసింహారెడ్డి, రంగయ్య, శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, కాముని ఉమేష్, గాలిపెల్లి లక్ష్మణ్, భూంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్




**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు ఉదయం ఝరాసంగం నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు పరమేశ్వర్ ( మేడపల్లి ) అమర్ జీత్ (కృష్ణాపూర్ ) లను మండంలోని తమ ఇంటి వద్ద అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మంగళవారం రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచు లు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించా లని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు ప్రజల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయి నప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనివారు హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు. తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు.

# శ్రీశైలం ముదిరాజ్ ను పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలి

**సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అని నినాదం చేసి లాఠీ దెబ్బలు తిని కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అని సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్ తెలిపారు. ఉచిత విద్యా, వైద్యం, న్యాయం, ఉపాధి కల్పనయే లక్ష్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి శ్రీశైలం పోటీ చేస్తున్నారన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో పోటీ చేస్తున్న శ్రీశైలం ముదిరాజ్ కు అంబేద్కర్ ఐడియాలజీ మిషన్, బి సి ఎఫ్ సంఘాలు మద్దతు ప్రకటించారు. అనంతరం ప్రచార వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ఉద్యోగాన్ని వదులుకున్న శ్రీశైలం కు ఒక నోటు, ఒక ఓటు ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఒక పేద బిడ్డకు 90000 92669 నంబర్ కు ఫోన్ పే గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం చేయాలని, అలాగే పట్టభద్రుల ఓటర్లందరూ శ్రీశైలం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు చిన్న రాములు, లింగస్వామి, లింగమూర్తి గౌడ్ పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ కల్యాణోత్సవం





**జగదేవపూర్: ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి) :** వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా పెద్దమ్మ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం జగదేవపూర్ మండలం నబినగర్ లో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించారు. సోమవారం మధ్యాహ్నం వేద పండితుల మధ్య అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే అమ్మవారికి ఒడిబియ్యం పోసేందుకు ఆసక్తి చూపారు. విగ్రహదాత జగదేవపూర్ మాజీ సర్పంచ్ బుద్ధ జ్యోతి మహేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు జ్యోతి మహేందర్ కు శాలువా కప్పి అమ్మవారి ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. అలాగే ముదిరాజ్ సంఘం నేతలు బలరాం, పరమేశ్వర్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారికి ఘనంగా బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాలయ్య, కనకయ్య, శేఖర్, రాజు, నర్సింలు, కరుణాకర్, మల్లేశం, భాస్కర్, బాలయ్య, శ్రీను, కార్తీక్, బాలకృష్ణ పాల్గొన్నారు.


# అనారోగ్యంతో వీఆర్ఏ మృతి ఆర్థిక సహాయం అందజేసిన తాసిల్దార్ హరి కిరణ్ కుమార్



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**మండల పరిధి రాముని నిపట్ల గ్రామంలోని ఆకుల మల్లయ్య ముదిరాజ్ (70) కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న తాసిల్దార్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల పరుశరాములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ పెద్దమ్మల దర్శనం అమోఘం





**అమ్మల ఆశీస్సులతో అభివృద్ధి చేద్దాం**

**నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి**

**జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



**కొల్చారం (ప్రజాజ్యోతి )** ఆదిశక్తి పరాశక్తులు అయినా రేణుక ఎల్లమ్మ దేవి పెద్దమ్మలను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జ్ పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొంగోడులో పెద్దమ్మ తల్లిని దర్శనం మరియు పోతంశెట్టిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక మాత ఆలయాన్ని రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్, లు దర్శించుకోగా వారిని గౌడ సంఘం సభ్యులు కొమ్ముల యాదగౌడ్,రాజ గౌడ్ లు శాలవాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తీర్థప్రసాధం అందజేశారు.కొంగోడు లొ ముదిరాజ్ సంఘం పెద్దలు గంప లక్ష్మయ్య ఆధ్వర్యంలో అతితులను సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలు మరియు రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరికీ ఎల్లప్పుడూ ఉండి గ్రామ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి ,జిల్లా నాయకులు మరేల్లి అనిల్ ,మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘ మండల అధ్యక్షుడు గజిని వెంకట్ గౌడ్ ,మాజీ సర్పంచ్ గడ్డమీది నర్సింలు. కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్, పోతంశెట్టిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీద రాములు ,స్వామి, గౌడ సంఘం నాయకులు అంజా గౌడ్. జోగిపేట విట్టల్ గౌడ్ ,ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కొప్పుల యేసు రాజు, మహేందర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రియా జాలి ,ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు హరీష్ వర్ధన్, చిన్నగనాపూరు మాజీ సర్పంచ్ లక్ష్మీపతి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణుక మాత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టపగలు అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలు సీజ్...

**– కోకో కోల పరిశ్రమ నుంచి కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలోకి అక్రమంగా మట్టి తరలింపు**

**– నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలు సీట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు**



**మనోహరాబాద్, ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలోకి ఓ పరిశ్రమకు అనుమతులు లేకుండా పట్టపగలే అక్రమంగా మట్టి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం, అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను పోలీసులు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# ఓటర్ల జాబితా సిద్ధం





**జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్లు**

**పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్,04 ఫిబ్రవరి–** గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసిగ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం, సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు–2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు–2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్–09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నంసమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,బిఎస్ పి సిద్ధి రాములు , బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సిద్ధి యోగ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు




**సిద్దిపేట ప్రజాజ్యోతి :**దేశ సనాతన ఋషి సంపద సూర్య నమస్కారాలు అని సంక్షేమ సిద్ధి యోగ జిల్లా అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి పెద్ది మనోహర్, రన్నర్స్ అసోషియేషన్ ప్రతినిధి కత్తుల బాపు రెడ్డి అన్నారు. రథ సప్తమి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో సంక్షేమ సిద్ధి యోగ ప్రతినిధి బొజ్జ అశోక్ ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య భగవానుని నామాలను ఉచ్చరిస్తూ సూర్య నమస్కారాల సాధన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు యోగ సాధన చేసి ఆరోగ్యంగా జీవించాలన్నారు. సూర్య నమస్కారాల సాధన చేయడం వల్ల దయ నందన జీవితం ఉల్లాసంగా ఉంటుందన్నారు. ప్రపంచానికి యోగ విద్యను భారత దేశ ఋషులు పరిచయం చేశారన్నారు. ఆహార విధానాల్లో మార్పులు చోటు చేసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడుతున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కరమైన ఆహార విధానాలను అవలంబిస్తూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సిద్ధి యోగ ప్రతినిధులు ఎలిగేటి కృష్ణమూర్తి, జూలురి రవికుమార్, కాపర్తి రాములు, పోతుల రాజు, కడవేర్గు రమేశ్, శ్రీనివాస్, సురేశ్, బడ్ల భాస్కర్, బిక్షపతి, దూస శివ, దేవేందర్ గౌడ్, సురేందర్ రెడ్డి, సూరం పద్మజ, రోజారమణి, శారద, లావణ్య రెడ్డి, జిల్ల వనజ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావోద్దు



**– ఎస్ ఐ చంద్ర మోహన్**

**జగదేవపూర్: ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి):** యువత మత్తుకు బానిస కావోద్దని జగదేవపూర్ ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం కొండపోచమ్మ దేవాలయం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారు జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని, ముఖ్యంగా సెల్ పోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, సూచించారు. అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా,ఉండాలని ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పెట్ బోయిని సాయి యాదవ్, తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్, పోలీస్ సిబ్బంది కళాజాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి



**ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి :** కురుమేడు గొల్లపల్లి గ్రామంలో దిండి యాదవ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ వారి కుటుంబానికి మానసిక ధైర్యాన్నివ్వాలని ఆ భగవంతుని కోరుతూ వారి కుమారులు దిండి చంద్ర ప్రకాశ్ రెడ్డి దిండి శ్రీనాథ్ రెడ్డి స్నేహితులు వెంకట్ చారి శ్రీకాంత్ రెడ్డి రామకృష్ణ గౌడ్ పల్లెలు నరసింహారెడ్డి పల్లెల శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో అభిమానులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో ఎమ్ఎస్కే హెల్త్ టెక్నాలజీ సేవలు




**ముషీరాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** భారత్‌లో ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్‌కేర్‌లో విప్లవాత్మకంగా మార్చడంలో భాగంగా ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో డేటా-ఆధారిత మస్క్యులోస్కెలెటల్(ఎమ్ఎస్కే) హెల్త్ టెక్నాలజీని తమ సేవలతో అనుసంధానం చేయనున్నట్లు ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రయత్నంలో భాగంగా ప్రతిష్టాత్మక నార్డిక్ హెల్త్ ఫిన్‌లాండ్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుని ఎమ్ఎస్కే హెల్త్ టెక్నాలజీ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెన్నెముక, భుజం, తుంటి, మోకాలి ఆరోగ్యం కోసం అత్యాధునిక బయోమెకానికల్ ఆప్టిమైజ్ వ్యాయామ చికిత్స పరికరాలు హైదరాబాద్‌లోని కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీ.ఎస్.ఎస్.హెచ్)లో అందుబాటులో ఉంటాయన్నారు. ఇది సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాబోయే మొట్ట మొదటి స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అని తెలిపారు. అత్యాధునిక వెన్నెముక, క్రీడా ఆరోగ్య సంరక్షణకు కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని మరింత పెంచడానికి సిద్ధంగా ఉందన్నారు.

## ఘనంగా ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం




ఆంకాలజీ ప్రొఫెసర్లకు 'ద బెస్ట్ ఆంకాలజిస్ట్-25' అవార్డులు ప్రధానం


**ముషీరాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కోటిలోని యూనివర్సిటీ దర్బార్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వీరనారి చాకలి అయిలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యా ధనంజయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కేర్ హాస్పిటల్ హైటెక్ సిటీ డైరెక్టర్ అసోసియేట్ క్లినికల్, సీనియర్ ఆంకాలజిస్ట్ ప్రొ.డా.గీత నాగశ్రీ, ఎం.ఎన్.జే గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రొ.డా.బి.ఉమాకాంత్ గౌడ్, ఎంఎన్జే ప్రొ.డా.జి.జోసఫ్ బెంజిమెన్, జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి కౌన్సిల్ అడ్వైజర్ డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, టీసీసీ అధ్యక్షులు డా.రాజనారాయన్ ముదిరాజ్, సెక్రెటరీ జనరల్ డా.కేపీ.హేమంత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. నగరంలో క్యాన్సర్ నివారణకు కృషి చేస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్ డా.గీతా నాగశ్రీ, ప్రొ.డా.బి.ఉమాకాంత్ గౌడ్, ప్రొ.డా.జి.జోసఫ్ బెంజిమెన్ లకు 'ద బెస్ట్ ఆంకాలజిస్ట్-25' అవార్డును ప్రొ.సూర్య ధనంజయ్ ఘనంగా సన్మానించి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.కృష్ణాజీ రావు, డా.దేవేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.యాదయ్య, ప్రముఖ వ్యాఖ్యాత వచన ప్రియా పాటిల్, జి.నవీన్ కుమార్, బత్తుల హేమంత్ పాల్గొన్నారు.

# కుంట్లూరు హై స్కూల్ లో చోరీ

## తాళాలు పగలగొట్టి టీవీ బ్యాటరీలు ఎత్తుకెళ్లిన దుండగులు

## నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు






**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి )** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు హై స్కూల్ లో సుమారు 90 వేల రూపాయల విలువైన టీవీ బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. మన ఊరు మనబడి పథకం కింద ప్రభుత్వం కుంట్లూరు హైస్కూల్ కు విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన నిర్వహించేందుకు పదవ తరగతి గదిలో టీవీ(ఐ.ఎఫ్.పి) ప్యానల్ ని ఏర్పాటు చేయడం జరిగింది.విద్యుత్ సౌకర్యం లేకపోయినా విద్యార్థుల విద్యా బోధనకు ఆటంకం లేకుండా ఉండేందుకు సుమారు 90 వేల రూపాయల విలువైన బ్యాటరీలను టీవీకి అమరిచ్చారు.దీంతో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ టీవీ ద్వారా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 2న ఆదివారం సెలవు రోజు కావడం మరుసటి రోజు వసంత పంచమి రావడంతో హై స్కూల్ కు వరుసగా రెండు రోజులు సెలవులు ప్రకటించారు.దీనిని అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగులు పదవ తరగతి తలుపులకు వేసిన తాళాన్ని పగలగొట్టి ఆరు బ్యాటరీలను ఎత్తుకొని వెళ్లారు. మంగళవారం తిరిగి పాఠశాల ప్రారంభం కావడంతో స్కూల్ సిబ్బంది చోరీ జరిగిన విషయాన్ని గమనించి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇదే విషయాన్ని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి, అబ్దుల్లాపూర్మెట్ ఎంఈఓ కు ఫిర్యాదు చేయడం జరిగిందని,టీవీ బ్యాటరీలు చోరీకి గురి కావడంతో రేపటి నుండి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతులు ఎలా నిర్వహించాలో తెలియడం లేదని హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. కుంట్లూర్ హై స్కూల్ కు ఈ విద్యా సంవత్సరం నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారిందని, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండే సిబ్బంది ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలల నుండి సిబ్బందిని ఇక్కడ నియమించడంలో చొరవ చూపడం లేదని, ఈ విషయంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ బడులకు రక్షణ కరువవుతుందని అధికారుల నిర్లక్ష్యంతో ఇటీవల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వంట సామాగ్రిని తస్కరించేందుకు తలుపులు ధ్వంసం చేయడంతో పాటు కిటికీ ఊచలను వంచడం జరిగిందని, మంచినీటి ట్యాంకులకు అమర్చిన నల్లాలను, స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి రక్షణకు ఏర్పాటు చేసిన జాలీలను సైతం దుండగులు సత్కరించడం జరిగింది. ప్రభుత్వ బడుల రక్షణకు ఒక్క వాచ్ మెన్ ను ఏర్పాటు చేయలేని దుస్థితిలో విద్యాశాఖ అధికారులు ఉన్నారని, ప్రభుత్వ బడులను సమర్ధవంతంగా నిర్వహించడం చేతకాకపోతే ప్రచార ఆర్భాటాలు ఎందుకని, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని నమ్మకంతో తమ పిల్లలను బడుల్లో చేర్పిస్తే నిరాశ ఎదురవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈరోజు బ్యాటరీలు ఎత్తుకెళ్లిన దుండగులు రేపటి రోజు టీవీలను ఎత్తుకెళ్లిన విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తూనే ఉంటారా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. స్కూల్ వేళలు ముగిసిన అనంతరం కొందరు ఆకతాయిలు స్కూలు ప్రహరీ గోడ దూకి వచ్చి నానా హంగామా సృష్టిస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సెలవు దినాల్లో సాయంత్రం వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి ఆకతాయిల ఆట కట్టించాలని స్కూల్ ఉపాధ్యాయులు హయత్ నగర్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పదవులకే వీడ్కోలు తప్ప.. ప్రజాసేవకు కాదు..







- కౌన్సిలర్ గా మీర్ తాహేర్ అలి వీడ్కోలు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా 14 వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి కి నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలంటే పదవులు అవసరం లేదని, సేవ చేయాలనే సంకల్పం ఉంటే సరిపోతుందన్నారు. కరోనా లాంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ సహా పాలకవర్గ సభ్యులు చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు. అదేవిధంగా 14 వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి చేసిన సేవల కాలనివాసులో చెరగని ముద్ర వేశారని అన్నారు. 14 వ వార్డు ఎల్లప్పుడు వార్డు సమస్యల గురించి మాట్లాడేవారని, ఏ సమస్య వున్న నా దృష్టికి కాని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చి అది పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారని అన్నారు. పార్టీ లకు అతీతంగా నేడు అతని వీడ్కోలు సమావేశానికి ఇంత మంది జనాలు రావడం ఇది మీర్ తాహేర్ అలి చేసిన సేవలకు నిదర్శనం అని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తన హయాంలో పరిగి మున్సిపల్ కు 15 కోట్ల మంజూరు చేయించి ప్రతి వార్డు లో అబివృద్ధి చేయించామని, ఎలక్షన్ కోడ్ వచ్చినందున అప్పట్లో కొంత మేరకు పనులు నిలిచిపోయాయని తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం లో మున్సిపల్ ఐటి శాఖ మంత్రి గా వున్నా కేటీఆర్ తో 2023 జులై లో పరిగి మున్సిపల్ కు 25 కోట్లు మంజూరు చేయించి వార్డుల వారిగా అభివృద్ధి పనులు చేయించామని అన్నారు. కొత్త పాలకవర్గం వచ్చే వరకు వార్డులలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ మీర్ తాహేర్ అలి ఏదైన సమస్య వున్న తక్షణమే స్పందించారని, ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. వార్డులో నీటి సమస్య గురించి తెలుపగా గత కొన్ని రోజుల క్రితం బోర్లు వేయించామని, అలాగే 14 వార్డు లో నీటి సమస్య తీర్చుడానికి ఒవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను నిర్మాణం కొరకు మంజూరు చేయించి ఆ పనులు ప్రారంభించామని అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాహేర్ అలి అందరితో కలుపుగోలుగా, ప్రతి కార్యక్రమంలో ముందు వుంటారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి కి శాలువా పూల దండాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాలనీ వాసులు దాదాపు అందరు పూల మాలలతో శాలువా లతో తాహేర్ అలి నీ ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ బషీర్, హషం బాయ్, అబ్దుల్ సలాం సాబ్, జలీల్ సాబ్, యూసఫ్ సాబ్, అంజద్, సమీర్, ఇమ్రాన్, అహ్మద్, మజహర్, వాలే శంకర్, ప్రవీన్ సేట్, పూసల వెంకటేష్, డి.శ్రీ నివాస్ కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ఆర్థిక వ్యవస్థగా భారత్



- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం
- ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం, భారీ ర్యాలీ నిర్వహణ

**చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** రానున్న రోజుల్లో భారత్ ప్రపంచంలో గొప్ప ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే భాజపా నేత కేఎస్ రత్నం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో మంగళవారం చేవెళ్లలో ప్రధాని మోదీ చిత్రపటానికి భాజపా శ్రేణులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు చేవెళ్ల పట్టణ కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ.. దేశంలో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు పడుతున్నాయి అన్నారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభం నెలకొన్న భారత్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత నిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, డాక్టర్ మాల్గారి వైభవ్ రెడ్డి వెంకట్ రెడ్డి, జి కృష్ణ గౌడ్, చేగురి ప్రవీణ్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, పిసరి శ్రీకాంత్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, అభిలాష్ బాబు, బాల్ రెడ్డి, బొబ్బిలి కుమార్, అదిరే రమేష్, సమ కృష్ణ, వెంకటేష్ పాగ, బార్ల కృష్ణ, ఉమాశంకర్, కర్ణాకర్, పెద్దోళ్ల కృష్ణ, కె కృష్ణ ,టి మధుమోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్గారి భార్గవ్ రెడ్డి, మధుకర్ రెడ్డి ప్రకాష్, జయసింహ, భాస్కర్, రాజు, యాదయ్య, రుషి, కె కర్ణాకర్, అభిషేక రెడ్డి, మహేందర్, భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం




-బిజెపి యేతర రాష్ట్రాలపై చిన్న చూపేలా

-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు

-కేంద్రంలోని బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై సవతి ప్రేమ

-యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్



**తాండూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :-** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు నిరసనగా మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపి యేతర రాష్ట్రాలపై సవతి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎంపీలు 8 మంది ఉన్నప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేసిన పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులుగా ఇద్దరు ఉన్న కూడ తెలంగాణకు న్యాయం చేయలేదన్నారు.కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలోవికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అనిల్ తాండూర్ మండల్ ప్రెసిడెంట్ సుధాకర్, పెద్దేముల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్,బషీరాబాద్ మండల అధ్యక్షుడు సతీష్,బషీరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్తాఫ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ప్రేమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు రవి, రఫీక్,రామకృష్ణ ,ప్రవీణ్,చరణ్,హరీష్ గౌడ్, సునిల్, సుధీర్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 3 నామినేషన్లు







### గ్రాడ్యుయేట్ స్థానానికి 2...టీచర్స్ స్థానానికి 1

### నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఇద్దరు, టీచర్ స్థానానికి ఒక్కరు నామినేషన్లు వేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు.

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి...జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.

టీచర్స్ ఎమ్మెల్సీకి...ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ఇన్నారెడ్డి తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు.నేటి వరకు మొత్తం 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, నలుగురు టీచర్ స్థానానికి నామినేషన్ వేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ స్థానాలకు కలిపి మొత్తం 12 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే.మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు పెంపు



**చొప్పదండి, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు ఈనెల 6వ తేదీ వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని ఒక ప్రకటనలో తెలిపారు. 2025ు26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ 6వ తరగతి ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలు ఎంపికైన విద్యార్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ లు ఉంటాయన్నారు. వీటిలో అర్హత సాధించిన వారికి అడ్మిషన్లు కల్పిస్తారని తెలిపారు. సంక్షేమ గురుకులాలు విద్యా వికాసానికి కల్పతరువులని, పేదింటి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాయని అన్నారు. నాణ్యమైన విద్య ,సన్న బియ్యంతో భోజనం, ఉచిత యూనిఫాం ,బెడ్ షీట్స్, పుస్తకాలు, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలు ఉన్నాయన్నారు. క్రీడా సాంస్కృతిక రంగాల్లో శిక్షణ, ఆరవ తరగతి నుండి విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ నేర్పుతున్నట్లు చెప్పారు. పొడిగించిన గడువును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు ,ప్రిన్సిపాల్ జి.కాళహస్తి కోరారు.

# అనుబంధ ఓటర్ల లిస్టు పై సమావేశం



**చొప్పదండి, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల సప్లిమెంటరీ అనుబంధ ఓటర్ల తయారీ, మార్పులు, చేర్పులపై చర్చించారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్, చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ చిత్రపటానికి పాలభిషేకం..

### దేశాన్ని అభివృద్ధి దిశలో పరుగులు పెట్టించే బడ్జెట్ ... చారిత్రక బడ్జెట్....

### 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు గొప్ప శుభవార్త...కోట్లాదిమందికి ఊరట నిచ్చే విషయం...

### బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రధాని మోదీ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారు గాయత్రి దేవి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టించే చారిత్రక బడ్జెట్ అని బిజెపి కరీంనగర్ సౌత్



జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి దేవి అన్నారు. ముఖ్యంగా రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, కోట్లాదిమంది వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనం కలిగించే శుభవార్త చెప్పారన్నారు. క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీనుంచిమినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కస్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉండేలా బడ్జెట్లో కేటాయింపులు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, బాధ్యులు జోన్ బాధ్యులు నాంపల్లి శ్రీనివాస్, గాజే రమేష్, అడిచర్ల రాజు, నాగసముద్రం ప్రవీణ్ , పురం హరి, పొన్నం మొండన్న , సంతోష్, భాస్కర్, మహేష్, వంశీ, మల్లికార్జున్, కన్నంబ, సతీష్, శ్రవణ్, రవి, వెంకటేష్, విజయ్ , సుమంత్, సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి) :** గత మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న ఉపాధిహామీ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగుల పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు చేరవేయడంతో పాటు ఈ మధ్య వ్యవసాయ కూలీల కోసం ప్రారంభించిన ఇందిరమ్మ భరోసా పథకం లబ్ధిదారులను ఎంపిక చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సిబ్బంది యొక్క మూడు నెలల వేతనాలు విడుదల చేయాలని అన్నారు.ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాల పోషణ భారంగా మారి, పిల్లలకు ఫీజులు కట్టలేక,నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధిహామీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గతంలో సమ్మె చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను అన్నింటిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పే స్కెల్ నుఅమలు చేయాలని అన్నారు.లేని పక్షంలో సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చొరవ చూపి వెంటనే ఉపాధిహామీ సిబ్బంది సమస్యలనుపరిష్కరించాలనిపెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేపై మండిపడ్డ జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు



**జగిత్యాల అర్బన్ ఫిబ్రవరి 4 ప్రజాజ్యోతి** మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే నివేదిక తప్పుల తడక అని అన్నారు. 56 శాతానికి పైగా ఉన్న బీసీలను 46.2 శాతంగా చూపిస్తారా అని డిమాండ్ చేశారు. సర్వే పూర్తిస్థాయిలో పూర్తికాకుండానే లెక్కచెప్పడం వెనుక కుట్ర ఉన్నది అని అన్నారు. బీసీలకు రిజర్వేషన్ల పెంచాల్సి వస్తదని తూతూ మంత్రంగా సర్వే నిర్వహించడం బాధాకరం అని అన్నారు. మన రిజర్వేషన్లు సాధించుకోవడానికి బిసి కులసంఘాలు ఏకమై పోరాటం చేయడానికి సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. 42 శాతం కోటా ఇవ్వకుంటే రణరంగమే అని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కూడా తాజాగా చేసిన బడ్జెట్ లో కేవలం రూ. 2500 కోట్లు మాత్రమే కేటాయించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బిసి ల అభివృద్ధి కోసం కేంద్రం తక్కువగా బడ్జెట్ కేటాయించడం వివక్షరమని బిసి సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కేటాయింపులు బిసి ల సంక్షేమానికి సరిపోవని, సామాజిక న్యాయానికి పెద్ద ద్రోహమని నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతిరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుంటే ఆమరణ నిరాహారదీక్షలు చేపడుతామని, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా బిసిల ఆత్మగౌరవంతో ఈ ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు డివిజన్లలో పర్యటించిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్



### పారిశుద్య పనులతో పాటు వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించిన కమీషనర్

### అధికారులకు పలు ఆదేశాలు జారీ

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** నగరంలో పారిశుధ్యంను ఇంకా మెరుగ్గా చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు పలు డివిజన్లలో పర్యటించారు. మొదటగా 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలోని నగరపాలక సంస్థ వేహికిల్ షెడ్డును సందర్శించారు. వేహికిల్ షెడ్డులో పారిశుద్య వాహానాల కోసం తెప్పించిన ట్రాక్టర్స్, ఆటోస్, ఇతర వాహానాల టైర్లను తనిఖీ చేసి పరిశీలించారు. పారిశుద్య అధికారులు, ఇంజనీరింగ్ డీఈ అధికారికి పలు ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్య అన్ని వాహానాలను పరిశీలించి, వాహానాలకు టైర్స్ చెడిపోయి ఉంటే అలాంటి వాహానాలకు కొత్త టైర్లను ఎక్కించేలా చర్యలు తీస్కోవాలన్నారు. రెండు రోజుల్లో అన్ని పారిశుధ్య వాహానాల టైర్లను మార్చాలన్నారు. అనంతరం 8 వ డివిజన్ అలుగునూరులో పర్యటించారు. మొదటగా నగరపాలక సంస్థ వార్డు కార్యాలన్ని సందర్శించి పరిశీలించారు. కార్యాలయంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మానేరు వంతెన వద్ద గల అంబేద్కర్ విగ్రహాం సమీపంలో డివైడర్ కు ఊ



డిపోయిన రేలింగ్ ను పరిశీలించారు. ఊడిపోయిన రేలింగ్ రీపేర్ చేయించి డివైడర్ ను మరమ్మతు చేయాలని ఆదేశించారు. మరో వైపు అలుగునూరు ప్రాంతంలో పలు కాలనీల్లో పర్యటించి... ప్రజల సమస్యలను తనిఖీ చేశారు. గత కొంత కాలంగా సీసీ రోడ్డులో మంచి నీటి పైపులైన్ లీకేజీని తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న మంచి నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బందికి సాయంత్రం లోగా లీకేజీని అరికట్టాలని ఆదేశించారు. అంతే కాకుండా మానేరు డ్యాం కట్ట నుండి లీక్ అవుతూ ప్లాట్లు, నివాస గృహాల చుట్టు చేరడంతో సంబంధిత ప్రదేశాన్ని కూడా స్వయంగా పరిశీలించారు. సీఫేజ్ వాటర్ తొలగింపు చర్యల పై ప్రత్యేక పారిశుధ్యం, ఇంజనీరింగ్ అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు కూడ సమాచారం అందించాలని సంబంధిత స్థల యజమానుల కు సూచించారు. మరో వైపు స్థాని పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శించి అందులో ఏర్పాటు చేసిన నర్సరీని తనిఖ చేశారు. నర్సరీ బెడ్లలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి ,వివిధ మొక్క ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగర్సరీల్లో మొక్కల సం౦క్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. బెడ్ల చుట్టు ఉన్న కలు పు మొక్కలను తొలగించి ప్రతి రోజు మొక్కలను నీటి తడులు అందిస్తూ సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పారిశుధ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమం



**కొడిమ్యాల,జనవరి 04,(ప్రజాజ్యోతి):**మండలం పూడూర్ గ్రామ రైతు వేదికలో మంగళవారం అడవి పందుల బెడద పంటల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అడవి పందుల నుండి పంటను రక్షించే విధానాన్ని రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు వివరించడం జరిగింది.సోలార్ ఫెన్సింగ్,మిరపలో తామర పురుగుకు సంబంధించి సందేహాలను రైతులు నేరుగా అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జ్యోతి,ఏఈవో రాజేష్,రైతులు పాల్గొన్నారు.

# గోదుర్ కమిటీ ఆద్వర్యంలో సీఐ నిరంజన్ రెడ్డి కి సన్మానం

**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని మంగళవారం గోధుర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆద్వర్యంలో సిఐ నిరంజన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్టాత్మక అవార్డు కు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హెూదాలో ఎనుముల నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని, అవార్డు ప్రదానోత్సవం లో దేశ రాజధాని ఎర్రకోటలో రాష్ట్రపతి నోట మెట్పల్లి పట్టణ పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ




కార్యక్రమంలో గోదురు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, వైస్ చైర్మన్ తడిసిన ప్రవీణ్, క్యాషియర్ రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు.





**సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారి తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరిపినారు. భారీ కేక్ కట్ చేసి డాక్టర్ దయానంద్ ఆయనకు తినిపించారు. అనంతరం అందరికీ స్వీట్లు, కేకు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదిన సందర్భంగా సెల్ఫీలు తీసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ఉత్సాహం చూపించినారు. అనంతరం ఆయనను పూలమాలలు,బొకేలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, మండల పట్టణ అధ్యక్షులు శివవేణు, గాదె చెన్నారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,రఫీ వంగరిరాకేష్, కమల్ పాషా,యూనిస్, మధు,వినుకొండ కృష్ణ, గఫార్,చారి,తోట సుజలా రాణి,గంద్ర విజయ సారధి రెడ్డి, ఆంగోతు రామారావు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ లో ఉద్యోగం సాధించిన మిస్ట్ విద్యార్థి శ్రావ్య శ్రీ.



**సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఈఈఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న జి.జె.ఎస్ శ్రావ్య శ్రీ గత నెల జనవరి 27,29 తారీకులలో హైదరాబాద్ ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ లో ఉద్యోగ అవకాశాల కొరకు నిర్వహించిన అర్హత పరీక్ష, మౌఖిక పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి 3.6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం పొందడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివినందుకు క్రమశిక్షణతో పాటు,ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వలన,ప్రతి విద్యార్థికి నైపుణ్యత పై ఆసక్తి కలిగించే విధంగా బోధన జరుగుతుందని అన్నారు. ఇలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వలన ఉద్యోగ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెను కళాశాలప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డిన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఏ క్యూ ఐ సి కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్ర రావు, ఈఈఈ విభాగ అధిపతి డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి . రాఘవరాజు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఆమెను ఘనంగా అభినందించారు.

# గంగారంలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు.




**సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి. :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను, మండల పరిధిలోని గంగారం గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసుకొని ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలోకోలగట్ల చెన్నకేశవరావు,కావేటి అప్పారావు,కోటమర్తి జవహర్లాల్,వాడే మల్లేష్, వలపర్తి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యం ప్రతిపక్షం పని అయిపోయింది డాక్టర్ మట్టా.

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో మట్టా.

**సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో పెనుబల్లి, వేంసూర్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని,గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, నిరుపేద లబ్ధి పొందాలంటేనే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని,ప్రతి ఇంటింటికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని, వారికి ఎటువంటి ఇబ్బంది ఉన్న అక్కడ నుంచే ఎమ్మెల్యే రాగమయి,లేదా నాకు ఫోన్ చేసి వారి కష్టాలను తీర్చే విధంగా పనిచేయాలని ముఖ్య కార్యకర్తలకు సూచనలు అందించారు. ప్రతిపక్షం పోటీ చేయడానికి లేరని,ప్రతిపక్షం పని అయిపోయిందని ఏ ఎన్నికల ముందు వచ్చిన గెలిపించి రాష్ట్రానికి బహు మతిగా అందించాలని సూచించారు. గత ప్రభుత్వం గారడిఅంకెల, మాటలతోటే పూటలు గడిపారని,మన ప్రభుత్వం పనులు చేయించి చూపుతోందని తెలియజేశారు. మీ గ్రామం అభివృద్ధి మీ చేతుల్లో ఉంది మీ వ్యక్తులను గెలిపించుకుంటే అభివృద్ధి కి ఆటంకం ఉండదని అన్నారు. గ్రామాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని,వెంటనే పరిష్కారానికి మార్గాన్ని చూపించారు. అఖండ మెజారిటీతో గెలుపును మనమే కైవసం చేసుకోవాలని ముఖ్య కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.




# ఘనంగా రథసప్తమి వేడుకలు.

**సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఉపన్యాసరత్న,నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో మంగళవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఉదయం ఆరాధన అష్టోత్తర పూజ సేవా కాలం పూర్తి అయ్యాక ఆవు పిడకల తోటి నిప్పురాజేసి, స్వచ్ఛమైన పాలతో సూర్యుడి ఎదురుగా బియ్యాన్ని వేసి చక్కటి పాయసం తయారుచేసి ద్రావిడ మీద సేవాకాలాన్ని పూర్తిచేసి,భక్తుల అందరి చేత ఆదిత్య హృదయం ఉపదేశ



పూర్వకంగా పారాయణ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలని, మానసికమైన ఆరోగ్యం, శారీరకపరమైన ఆరోగ్యం రెండు మనిషికి అవసరమని సూర్య భగవానుడు ఈ రెండిటిని ఇస్తాడని, ఆయనకి పూషనుడు అని పేరని,అనగా మనని పోషించువాడు అని అర్థం అని, ఏ రకమైన పోషణ అని ప్రశ్న వేసుకుంటే శారీరకమైనటువంటి పోషణ మానసికమైనటువంటి పోషణ కూడా ఇచ్చి మనలో తేజస్సును పెంచేవాడు సూర్య భగవానుడని అన్నారు.మన పెద్దలందరూ కూడా సూర్య మండల మధ్యవర్తి అయిన శ్రీమన్నారాయణ భగవానుని పూజించే విధానాన్ని చక్కగా నేర్పారని,ఈరోజు తెల్లవారుజామున ఏడు జిల్లేడు ఆకులు నెత్తి మీద పెట్టుకొని స్నానమా చలించడం చాలా ఆరోగ్యానికి మంచిదని ఆయన అన్నారు.దీంట్లో ఆలయ ధర్మకర్తలు కమిటీ భక్తులు పాల్గొన్నారు.

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి





### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు

### పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు.ప్రపంచంలోని ఎథెన్స్ లోని పార్థినన్, ఈజిప్ట కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలు మార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, పాల్గొన్నారు.

# అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు





### నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు

### ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరించడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# వేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి.


### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి) :** వేసవి లో తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా పది రోజుల ప్రత్యేక కార్యచరణ ద్వారా త్రాగునీటి సరఫరా లో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ప్రత్యేక డ్రైవ్పై మండల స్థాయి సమావేశాలను నిర్వహించి, రోజు వారీ షెడ్యూల్ను రూపొందించి మండల బృందాలను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.మండల స్థాయిలో ఎంపీడీవో, మిషన్ భగీరథ ఏ ఈ, పంచాయతీ సెక్రెటరీ లు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడైతే త్రాగునీటి సరఫరా లో సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించి తద్వారా వేసవిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు . అన్ని మరమ్మత్తులు, సమస్యలను పరిష్కరించి రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ గ్రామాలలో త్రాగు నీటి సమస్య లను టోల్ ఫ్రీ నంబర్ 18005994007 ద్వారా తెలియపరచడం ద్వారా పరిష్కరింపబడతాయని కలెక్టర్ తెలిపారు.

# బాలల రక్షణకే బాల రక్షా భవన్. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి) :** బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలతను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ ,చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిరాశలో అక్కినేని అభిమానులు

టాలీవుడ్ అగ్ర హీరోలు చిరంజీవి వెంకటేష్, బాలకృష్ణ.. మంచి ఫామ్‌లో ఉన్నారు. మెగాస్టార్ చిరంజీవి ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' చేస్తున్నారు. తర్వాత కూడా రెండు చిత్రాలు ప్రకటించి ఉన్నారు. ఒకటి అనిల్ రావిపూడితో, మరొకటి శ్రీకాంత్ ఓదెలతో చేయబోతున్నారు. బాబీ కొల్లితో ఓ సినిమా ఉండబోతుందని టాక్ నడుస్తుంది. నటసింహం బాలకృష్ణ గురించి చెప్పాల్సిన పని లేదు. ఆయన కూడా మంచి జోరు మీదున్నారు. సెకెండ్ ఇన్నింగ్స్‌లో ఆయన జోరు మామూలుగా లేదు. తాజాగా డాకు మహారాజ్‌తో హిట్ అందుకున్నారు. అలాగే ఓటీటీలో అన్‌స్టాపబుల్‌తో మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. త్వరలో ఆఖండ-2 సెట్‌లో అడుగుపెట్టనున్నారు. కొంతకాలంగా పరాజయాలతో సతమతమవుతున్న విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం'తో అద్భుతమైన విజయం అందుకొన్నారు. అన్ని వర్గాల ఆడియన్స్‌లోనూ వెంకీ స్టామినా చూపించారు. అయితే ఆ జనరేషన్ హీరోల్లో నాగార్జున కాస్త వెనకబడి ఉన్నారు. అదే అభిమానుల్ని కాస్త ఇబ్బందికి గురి చేస్తోంది.

ప్రస్తుతం నాగార్జున చేతిలో రెండు సినిమాలు రెండు సినిమాలున్నాయి. రెండు సోలో హీరోగా సినిమాలు కాదు. ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' అందులో నాగ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇంకోటి రజనీకాంత్ 'కూలీ' అందులోనూ గెస్ట్ పాత్రే. ఈ రెండు సినిమాలు రిజల్ట్ ఎలా ఉన్నా నాగ్ వచ్చేది ఏమీ ఉండదు. సోలో హీరోగా వచ్చి, హిట్ పడితేనే అభిమానులు ఆనందిస్తారు. కెరీర్‌కీ స్పీడు వస్తుంది. కానీ నాగ్ ఎందుకో ఆ దిశగా ఆలోచించడం లేదు. కొత్తగా ఒప్పుకొన్న సినిమాలూ లేవు. ఆయన ఈ మధ్య కొత్త కథలు వినడం లేదని సన్నిహితులు చెబుతున్నారు. కుబేర, కూలీ పూర్తయిన తర్వాత కొత్త కథలు వింటారా? లేదా ఇంకేదన్నా ప్లాన్‌లో ఉన్నారా? అన్నది తెలియాల్సి ఉంది. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్‌లను చూసైనా నాగ్ స్పీడ్ అందుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.


### మరోసారి స్పెషల్ సాంగ్‌లో

# మెరవనున్న శ్రియ

యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్ఆర్ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది.



# జోక్స్ వేయడం మానేశా



బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ డైరెక్టర్ గా డెబ్యూ చేస్తున్న సిరీస్ 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్'. ఇందులో షారుఖ్ కూతురు సుహానా ప్రధాన పాత్రలో నటిస్తుంది. షారుఖ్ నిర్మాణ సంస్థ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టెన్‌మెంట్స్ నిర్మాణంలో ఈ సిరీస్ ని నెట్‌ఫ్లిక్స్ లో రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అభిమానులతో మాట్లాడారు. షారుఖ్ మాట్లాడుతూ.. "నేను నా అభిమానులను మనస్ఫూర్తిగా అడుగుతున్నాను. నా కుమారుడు ఆర్యన్ దర్శకత్వంలో తొలి అడుగు వేస్తున్నాడు. నటిగా నా కుమార్తె కూడా మీ ముందుకురానుంది. నాకు మీరిచ్చిన అభిమానంలో 50 శాతమైనా వారికి అందించండి. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. కొన్ని ఎపిసోడ్స్ చూశాను. చాలా ఫన్నీగా ఉన్నాయి. నాకు అలాంటి హాస్యభరిత సన్నివేశాలంటే ఇష్టం. నేను జోక్స్ వేస్తే ప్రేక్షకులు కొందరు నేను కోపంగా మాట్లాడానని అనుకుంటున్నారు. అందుకే జోక్స్ వేయడం మానేశాను. నా వారసత్వాన్ని ఆర్యన్‌కు అందించి నన్ను గర్వపడేలా చేయమని చెప్పాను" అన్నారు. మరోవైపు.. 'పఠాన్', 'జవాన్', 'డంకీ' చిత్రాలతో 2023లో హ్యాట్రిక్ సక్సెస్ అందుకున్న షారుక్ ఖాన్. గత ఏడాది ఆయన నుంచి ఏ సినిమా రాలేదు. తదుపరి చిత్రం గురించి ఆయన స్వయంగా అప్‌డేట్ ఇచ్చారు. ఇటీవల ఓ వేదికపై మాట్లాడిన ఆయన త్వరలో 'కింగ్'తో రానున్నట్లు చెప్పారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రూపొందుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. గతంలో వీళ్లిద్దరి కాంబోలో 'పఠాన్' తెరకెక్కి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్


### టీ20ల్లో మోస్ట్ డేంజరస్ మాన్‌స్టర్స్ వీళ్లే..

# భారీ రికార్డ్ సృష్టించిన ముగ్గురు

టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ఆండ్రీ రస్సెల్ నిలిచాడు. అతను 5321 బంతుల్లో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఏబీ డివిలియర్స్ (5985 బంతులు), గ్లెన్ మాక్స్‌వెల్ (5915 బంతులు) వంటి ప్రముఖ ఆటగాళ్లను అతను వెనక్కి నెట్టాడు. ఈ ఘనత సాధించిన ముగ్గురు ఆటగాళ్ల గణాంకాలను ఇప్పుడు చూద్దాం.. : ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు.

నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9000 పరుగుల





మార్కును చేరుకున్న ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 1. ఆండ్రీ రస్సెల్ (5321 బంతులు): టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. 2. గ్లెన్ మాక్స్‌వెల్ (5915 బంతులు): ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.

## కోహ్లీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్

ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కెప్టెన్ ఎవరనేది ప్రస్తుతం ప్రధాన చర్చనాంశంగా మారింది. ఫాఫ్ డు ప్లెసిస్ తప్పుకున్న తర్వాత, విరాట్ కోహ్లీ మళ్ళీ కెప్టెన్ అవుతారా అనే ప్రశ్న మొదలైంది. ఆర్‌సీబీ సీఓఓ రాజేష్ మీనన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. కోహ్లీ 143 మ్యాచ్‌లలో ఆర్‌సీబీకి నాయకత్వం వహించాడు, కానీ ట్రోఫీ గెలిపించలేదు. అయితే, అభిమానులు కోహ్లీ రిటర్న్‌ను ఆశిస్తున్నారు. విరాట్ కోహ్లీ మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సారథ్యం వహించగలడా? ఫాఫ్ డు ప్లెసిస్ విడుదలైన తర్వాత నుంచి ఇటువంటి ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు కెప్టెన్ ప్రశ్నపై జట్టు నుంచి ఓ కీలక ప్రకటన వచ్చింది. అదేంటో ఓసారి చూద్దాం.. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ తర్వాత టీం ఇండియా ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించనున్నారు. ఆ తరువాత, భారత ఆటగాళ్ళు ఐపీఎల్ 2025 లో కనిపిస్తారు. ఈ టీ-20 లీగ్ కొత్త సీజన్ మార్చి 21 నుంచి ప్రారంభమవుతుంది. అయితే, ఈ సీజన్ గురించి అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి ఎవరు కెప్టెన్ అవుతారు? ఆర్‌సీబీ కెప్టెన్ పేరు ఇంకా ఖరారు కాలేదు. విరాట్ కోహ్లీ మరోసారి ఆర్‌సీబీ సారథ్యం వహించవచ్చని చాలాసార్లు వార్తలు వచ్చాయి. మరోసారి అలాంటి వార్తలు ఊపందుకుంటున్నాయి. ఈ విషయంపై ఆర్‌సీబీ బృందం నుంచి కీలక ప్రకటన కూడా వచ్చింది. కోహ్లీ మళ్ళీ ఆర్‌సిబి కెప్టెన్ అవుతాడా?



అధికారికంగా ఇంకా ఏమీ చెప్పనప్పటికీ, కోహ్లీ మరోసారి నాయకత్వం వహించగలడని అభిమానులు నమ్ముతున్నారు. ఫాఫ్ డు ప్లెసిస్ విడుదలైన తర్వాత, తదుపరి కెప్టెన్ పేరు ఇంకా ప్రకటించలేదు. ఇంతలో, ఆర్‌సీబీ కెప్టెన్ ప్రశ్నపై ఆర్‌సీబీ సీఓఓ రాజేష్ మీనన్, 'ప్రస్తుతానికి మేం ఏం నిర్ణయించుకోలేదు' అంటూ చెప్పుకొచ్చాడు. అన్నారు. మా బృందంలో చాలా మంది నాయకులు ఉన్నారు. అలాంటి ఆటగాళ్ళు 4-5గురు ఉన్నారు. ఏమి చేయాలో ఇంకా చర్చ జరగలేదు. మేమంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తాం' అంటూ తెలిపాడు. 143 మ్యాచ్‌ల్లో ఆర్‌సిబికి నాయకత్వం: ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీతో అనుబంధం కలిగి ఉన్నాడు. అతను చాలా సంవత్సరాలు ఈ జట్టుకు నాయకత్వం వహించాడు. 2011లో, అతను మొదటిసారి జట్టుకు నాయకత్వం వహించాడు. అయితే, అతను 2013 సంవత్సరంలో పూర్తి సమయం కెప్టెన్ అయ్యాడు. అతను 2021 వరకు నిరంతరం కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తరువాత అతను కెప్టెన్సీని విడిచిపెట్టాడు. తరువాత ఫాఫ్ డు ప్లెసిస్ జట్టును నడిపించాడు. ప్లెసిస్ లేకపోయినా, విరాట్ కొన్ని మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

### మనోడు మామూలోడు కాదు భయ్యో..

## నెట్ వర్త్, లగ్జరీ కార్ల కలెక్షన్



ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో 37 బంతుల్లో సెంచరీ సాధించి, యువ భారత క్రికెటర్ అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్‌లో విజయాలను సొంతం చేసుకున్నాడు. అతను ఇప్పుడు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు, ఇది అతని అధిక బ్యాంక్ ఖాతా, విలాసవంతమైన కార్ల కలెక్షన్ ద్వారా వ్యక్తమవుతుంది. అభిషేక్ శర్మ తన సామర్థ్యాన్ని దేశీయ క్రికెట్, ఐపీఎల్ లో నిరూపించుకున్నాడు, తద్వారా జాతీయ జట్టు తరపున కూడా విజయాలను సాధించగలిగాడు. 2025 ఐపీఎల్ సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ 14 కోట్ల రూపాయలు చెల్లించి అభిషేక్ శర్మను జట్టులో కొనసాగించింది. ఈ భారీ మొత్తంతో అతని క్రికెట్ ప్రపంచంలో విలువను, అలాగే అతని ప్రతిభను చూపిస్తుంది. ఈ జీతం అతని ఆదాయంలో ఒక ముఖ్యమైన భాగం. ఐపీఎల్ లో సంపాదించడమే కాకుండా, అభిషేక్ శర్మ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా కూడా ఆదాయాన్ని సంపాదించుకుంటాడు. ఈ ఎండార్స్‌మెంట్‌లు అతనికి ఏటా 6-8 లక్షల రూపాయల వరకు ఆదాయం తీసుకొస్తాయి, ఇది అతని ఆర్థిక స్థితిని మరింత బలపరిచింది. అభిషేక్ శర్మ నికర విలువ సుమారు రూ. 12 కోట్లు, అంటే 1.5 మిలియన్‌ల వరకు ఉంటుంది. ఈ సంపద ప్రధానంగా అతని క్రికెట్ కాంట్రాక్టులు, దేశీయ లీగ్‌లలోని ప్రదర్శనల నుండి వచ్చింది. అభిషేక్ శర్మ క్రికెట్ మూలాలున్న కుటుంబం నుండి వచ్చాడు, అతని తండ్రి రాజ్ కుమార్ శర్మ ఒకప్పుడు క్రికెటర్ కానీ ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నారు. అతని తల్లి మంజు శర్మ గృహిణి. అతను తన జీవితాన్ని కోమల్, సానియా శర్మ అనే ఇద్దరు తోబుట్టువులతో పంచుకుంటాడు. అభిషేక్ శర్మకి లగ్జరీ కార్లపై చాలా అభిరుచి ఉంది. అతనికి %దీవీఔ 320ఎ% అనే కారు ఉంది, ఇది పనితీరు, ఇంధన సామర్థ్యం మేళనంగా ప్రసిద్ధి చెందింది. ఈ కారు అతనికి సౌకర్యాన్ని, అద్భుతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్‌లో సాధించిన విజయాలతో పాటు, అతని వ్యక్తిగత జీవితం కూడా ఎంతో ప్రేరణదాయకంగా ఉంటుంది. అతని ప్రదర్శనలు దేశీయ లీగ్‌లలో, ఐపీఎల్ లో ఉన్నప్పటికీ, అతని ఆటకు సంబంధించిన కసి, కృషి, పట్టుదల అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. జట్టులో ముఖ్య ఆటగాడిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి టీమ్‌లో కొనసాగటం, అతని క్రీడా ప్రతిభను మళ్లీ నిరూపిస్తుంది. అలాగే, వ్యక్తిగత జీవితం, కుటుంబం, స్నేహితులతో గడిపే సమయం కూడా అతనికి ఎంతో ముఖ్యమైనవి. ఈ విధంగా, అభిషేక్ శర్మ తనకంటూ ఒక విజయగాథను రాసుకుంటూ, తన ఆటలోనే కాకుండా, ప్రైవేటు జీవితంలోనూ సమృద్ధిగా ఎదుగుతున్నాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967